


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 29-10-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 43 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కశ్మీర్‌లో పర్యటించనున్న

## ఈయూపీ బృందం



న్యూఢిల్లీ: యురోపియన్ యూనియన్ పార్లమెంటరీ ప్యానెల్ (ఈయూపీపీ) అక్టోబర్ 29న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనుంది. ఈ సందర్భంగా 28 మంది సభ్యులతో ఈయూపీ ప్యానెల్ ప్రధాని నరేంద్రమోదీతో పాటు, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్‌ను సోమవారం కలిసింది. ఆర్టికల్ 370 రద్దు తరువాత కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రధాని మోదీ ప్యానెల్ సభ్యులకు వివరించారు. ఈ భేటీలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఈయూపీ ప్యానెల్ సభ్యులు కశ్మీర్‌లో ఉన్న ప్రజలు, స్థానిక మీడియా, డాక్టర్లతో మాట్లాడితే బాగుంటుందని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహ బూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ తన తల్లి ట్వీటర్ అకౌంట్ ద్వారా పేర్కొన్నారు. ప్రపంచానికి జమ్మూకశ్మీర్‌కు మధ్య ఉన్న లోహపుతెర ఎత్తాల్సిన అవసరం ఉందని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఏర్పడిన పరిస్థితులకు

తరువాయి 2లో..

### ఆయుష్ పీజీ సీట్లలో

## ఎస్టీ రిజర్వేషన్లు అమలు

**విజయవాడలో ఒక సీటు**
**తిరుపతిలో రెండు సీట్లు**

అమరావతి: ఏపీ ప్రభుత్వం తొలిసారిగా గిరిజన విద్యార్థులకు ఆయూష్‌లో పీజీ సీట్లలో చోటు కల్పించింది. గత ఐదేళ్లలో ఆయూష్ పీజీ సీట్లలో గిరిజన (ఎస్టీ) రిజర్వేషన్లు అమలు కాలేదు.

ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలో ఒక సీటు, తిరుపతి కళాశాలలో రెండు సీట్లను గిరిజనులకు కేటాయించింది.

ప్రభుత్వ నిర్ణయంపై గిరిజన మెడికల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రాధాన్యతాపరంగా నిధులు

## ఖర్చు చేయండి

- జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష
- పాత ప్రాజెక్టుల సంగతి సరే..
- కొత్త ప్రాజెక్టుల వివరాలు అందజేయండి
- భూసేకరణ, అటవీ అనుమతులు తప్పని సరి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పోలవరం, వెలిగొండ, వంశధార సహా కొత్త ప్రతిపాదిత ప్రాజెక్టులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. నిధుల వినియోగంలో జాగ్రత్త వహించాలని, ప్రాధాన్యత పరంగా ఖర్చు చేయాలని సీఎం పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా బేసిన్లలో రిజర్వాయర్ల నీటిమట్టాలు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులు సీఎంకు వివరించారు. అంతేగాక జిల్లాల వారిగా జరుగుతున్న ప్రాజెక్టుల వివరాలను నివేదిక రూపంలో తయారు చేసి ముఖ్యమంత్రికి అందజేశారు. కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరదలు వచ్చినా కొన్ని ప్రాజెక్టులు ఎందుకు నింపలేదంటూ అధికారులను ఆరా తీశారు. వచ్చే 40 రోజుల్లో వరద జలాలతో అన్ని ప్రాజెక్టులు నిండేలా కార్యచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాల్వల సామర్థ్యం , పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారుల నుంచి సమాచారాన్ని కోరారు. అలాగే ప్రస్తుతం కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులకు సంబంధించి

తరువాయి 2లో..

## గుంటూరును సుందరంగా తీర్చిదిద్దుతాం

- నగర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- పర్యటించిన మంత్రులు బొత్స, మోపిదేవి, ఎమ్మెల్యేలు, అధికారులు
- యూజీడీ పనులపై అసంతృప్తి
- బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటన
- వెంటనే రోడ్లను రెస్టోరేషన్ చేయాలని అధికారులకు బొత్స ఆదేశం



గుంటూరు : చిన్నపాటి చినుకు పడితే చాలు.. నగర వాసులు వణికిపోవాల్సిందే.. షెడ్డులోకి చేరిన బైక్ బయటికి రావాలంటే ముందు చక్రాలకు బురద బంధనాలు అడ్డుపడుతుంటాయి. ఉదయాన్నే ఇంటి ముందు ముగ్గు పెట్టాలంటే యూజీడీ పనులతో తవ్వేసిన గోతులు వెక్కిరిస్తుంటాయి. పిల్లలు బ్యాగులు భుజానపెట్టి స్కూల్‌కు బయలుదేరితే అడుగడుగునా గుంతలు భయపెడుతుంటాయి. ఇవన్నీ గత టీడీపీ అస్తవ్యస్త పాలనకు నిదర్శనంగా కనిపిస్తుంటాయి. శనివారం జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి గుంటూరులో పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వీటన్నింటినీ చూసి చలించిపోయారు.

వెంటనే ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. యూజీడీ పనులను పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందిస్తామని, ఇతర అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు.

### ఇసుక కొరతపై

## ఆందోళన వద్దు

**వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు**

వార్త 8వ పేజీలో

## రాజీనామా పరిష్కారం కాదు
## ప్రజా సమస్యలపై పోరాడాలి

**వంశీ రాజీనామా లేఖపై స్పందించిన చంద్రబాబు**

వార్త 2వ పేజీలో

### గ్రామ స్థాయిలో

## ఇసుక తవ్వకాలు సరళతరం

**రాష్ట్ర గనులు, భూ గర్భ వనరుల శాఖ కార్యదర్శి రామ్ గోపాల్**



విశాఖపట్నం: రాష్ట్రంలోని ప్రధాన నదులలో వరద ఉధృతి ఇంకా తగ్గనందున జిల్లాలలోని మొదటి, రెండవ మరియు మూడవ ఆర్డరు రీచ్‌లలో ఇసుక తవ్వకాలు చేయడానికి మూడు నెలల పాటు అనుమతిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూ గర్భ వనరుల

తరువాయి 2లో..




### అగ్రిగోల్డ్ బాధితులకు

## రూ.20 వేలలోపు డిపాజిట్లు చెల్లింపు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- అవసరమైన చర్యలు చేపట్టాలని డీజీపీ, సీఐడీ అధికారులకు ఆదేశాలు
- వీలైనంత ఎక్కువ మంది బాధితులను ఆదుకోవాలని నిర్ణయం

అమరావతి: అగ్రిగోల్డ్ బాధితులకు రూ.20 వేల లోపు డిపాజిట్లు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అగ్రిగోల్డ్ బాధితుల కోసం ఇప్పటికే రూ.1,150 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. తొలుత రూ.263.99 కోట్లు విడుదల చేస్తూ అక్టోబర్ 18న ఉత్తర్వులిచ్చింది. తొలి దశలో రూ.10 వేలలోపు డిపాజిట్లు చెల్లించాలని భావించింది. అయితే, అగ్రిగోల్డ్

తరువాయి 2లో..

## విశాఖలో నర్సింగ్ స్టూడెంట్ సూసైడ్...
## వేధింపులే కారణమా?



( ఫైల్ ఫోటో )

విశాఖ క్రైం : కేజీహెచ్ నర్సింగ్ హాస్టల్‌లోని తన గదిలో శివలక్ష్మి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నాన్ టీచింగ్ స్టాఫ్ వేధింపుల వల్లే ఆమె ఆత్మహత్య చేసుకుందన్న ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విశాఖపట్నంలోని కేజీహెచ్‌లోనర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. నర్సింగ్ మూడో ఏడాది చదువుతున్న బేబీ శివలక్ష్మి అనే యువతి హాస్టల్ గదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషయాన్ని గమనించి తోటి విద్యార్థినులు వెంటనే హాస్టల్ నిర్వాహకులకు సమాచారం అందించగా వారు పోలీసులకు ఫోన్ చేశారు. దీంతో పోలీసులు హాస్టల్‌కు చేరుకుని శివలక్ష్మి

తరువాయి 2లో..

# గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు 18 వేలు వేతనం చెల్లించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె




సబ్బవరం : గ్రామ పంచాయితీ కార్మికులకు నెలకు 18 వేలు వేతనం చెల్లించాలని అందకు అవసరమైన జీఓను విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గండి నాయనిబాబు, వ్యవసాయ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు యు.సత్యవతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏపి గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 28,29,30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజుల సమ్మె నిర్వహిచాలని అందులో భాగంగా సబ్బవరం మండ లం గ్రామ పంచాయితీ కార్మికులు, సిఐటియు అధ్వ ర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు గండి నాయనిబాబు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కార్మికులు జీవితాల్లో వెలుగులు నింపుతుందని కార్మికులు ఆశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తొలి మంత్రి వర్గ సమావేశంలో పారిశు ద్ధ్యం కార్మికులకు 18 వేలు వేతనం చెల్లిస్తానని తీర్మానించి ఐదు నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయితీ కార్మికులకు ఏ ఒక్కటీ అమలు చేయలేదని డిమాండ్ చేసారు. పంచాయితీ కార్మికులకు 1999లోనే జీఓ ఎమ్.ఎస్ నెంబర్ 551 ద్వారా గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఇచ్చిన ఆదేశాలు నేటికీ అమలు కాలేదని డిమాండ్ చేసారు. గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వమే జీతాలు చెల్లిం చాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ శాఖలు, సచివాల కేంద్రాలో&అటెండర్, వాచ్‌మెన్, తదితర ఖాళీ పోస్టుల భర్తీల్లో గ్రామ పంచాయితీ కార్మికులను తీసు కోవా లని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు బోర. పరదేశిరావు, కె.వెంకటేష్, పెట్ల అప్పారావు, సిఐటియు నాయకులు ఎమ్.గౌరీష్, చంటి, అప్పారావు, కార్మికులు పెంటారావు, అప్పారావు, కోటి, బండియ్యమూర్తి, సముద్రం తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల సొమ్ము కాజేశారు

**- స్పందనలో ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు**



దేవరాపల్లి : మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన 2013-14 టు 2017- 18 ఏడాదికి సంబంధించి ఓడిఎఫ్ ద్వారా నిర్మించిన మరుగు దొడ్ల సొమ్ము కాజే చేశారు అంటూ ఆ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు సోమవారం స్పందన కార్య క్రమంలో ఎంపీడీఓ సిహెచ్. సుబ్బలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మా గ్రామంలో 219 ఇళ్లకు మరుగుదొడ్లు మంజూరు కాగా ఇందులో 119 ఇల్లలకు మరుగుదొడ్లను నిర్మాణం చేపట్టకుండా నే బిల్లులు చెల్లించారు. ఇదిలా ఉండగా ఈ పథకం ద్వారా సుమారు పదిహేను లక్షల రూపాయలు అన్యాక్రాంతం అయ్యాయని వారు తెలిపారు. జిల్లా నోడల్ అధికారి ఆర్టీఐ ద్వారా రిపోర్ట్ పై విచారణ జరపాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సోమవారం స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యల నుంచి 16 దరఖాస్తులు వచ్చాయని పెన్షన్ కోసం 14 దరఖాస్తులు రాగా అందులో మరుగుదొడ్ల సమస్య పై ఎ. కొత్తపల్లి ఒక ఫిర్యాదు అలాగే అదే గ్రామానికి సంబంధించి గ్రామకంఠం స్థలం యొక్క సరిహద్దులను చెప్పాలి అంటూ మరో దరఖాస్తు వచ్చిందని ఆమె తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో ఏ కొత్తపల్లి నుంచి ఫిర్యాదు చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు లో కంచిపాటి రాజినాయుడు, సిహెచ్. సత్య వెంకట రమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**మున్సిపాలిటీ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నామని హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి, టీం లీడర్ జయ కుమార్‌లు విజయభానుకి తెలిపారు. 24వవార్డు, మేదరవీధి, అయ్యన్నపాలెంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టీం నెంబర్ 23లోని సభ్యులు అందరూ పాల్గొన్నారు.**

# మంత్రి కృష్ణదాస్‌ను కలిసిన ఎమ్మెల్యే అదీప్



పరవాడ : మంత్రి ధర్మాన కృష్ణదాస్‌ను సోమ వారము అముదాలవలసలో గల తన స్వగ్రహంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డీ అదీప్ రాజ్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈనెల 31వ తేదీన శ్రీ జగద్గురు స్వరూపా నందసరస్వతీ జన్మదిన వేడుకుల అహ్వాన పత్రికను అందజేశారు.

తప్పనిసరిగా ఈ జన్మదిన వేడుకులకు హజరు కావాలనీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మంత్రి కృష్ణదాస్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసు రావు, భగవాన్ జయ రాం, కోటాన రాము, ముమ్మన దేముడు తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



దేవరాపల్లి : విద్యార్థులులో పరీక్షల భయం పోగొట్టేందుకు స్పందించే హృదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ టాలెంట్ టెస్ట్ పరీక్ష విధానాలను విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు మండలంలోని ఏ. కొత్తపల్లి మునిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షలు ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు జి. సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్ద వెంకటరమణ పర్య వేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయిని చమురు మహేశ్వరి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సుబ్ర హ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో తహశీల్దార్‌కు సమస్యలపై

# వినతిపత్రం అందజేసిన మత్స్యకార నాయకులు



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు ఇవ్వాలని, ఇటీవల తుపానుల వలన చేపలవేట లేక ఇబ్బందులు పడుతున్న మత్స్య కారులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి ఆదుకోవాలని మత్స్య కార నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చోడిపల్లి అప్పారావు, మేరుగు అప్పల నాయుడు, మేరుగు అప్పల రాజు తదితరులు ఉన్నారు.

# సేవా గుణం ఎంతో గొప్పది




అచ్యుతాపురం : సేవా గుణం ఎంతో గొప్పదని ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పిఎస్‌టి పట్నాయిక్ అన్నారు .సోమవారం శ్రీశ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి తిరునక్షత్రం సందర్భంగా కూర్మన్నపాలెం వికాస తరంగిణి వారు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి ఫ్యాన్ ,ఛార్జింగ్ లైట్ అందజేశారు.

## ఇండస్ ఆసుపత్రిలో

# కేదావర్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తాం



విశాఖపట్నం : జగదాంబ దరి ఇండస్ ఆసుపత్రిలో అత్యున్నత సాంకేతిక విదానాలతో అరుదైన కిడ్నీ శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు ఇండస్ ఆసుపత్రి నేపాలజీ వైద్య నిపుణుడు డాక్టర్ కృష్ణంరాజు తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లికి చెందిన ఎస్. సింహాచలం (35)కు గత ఐదు సంవత్సరాలుగా అనారోగ్యా సమస్యలతో బాద పడుతున్నాడు. స్థానికంగా వైద్యుల వద్ద వైద్య చికిత్స పొందిన తన ఆరోగ్యం బాగలేక పోవటంతో పాటు మరింత తీవ్ర అనారోగ్యానికి గురిఅయ్యాడు. దీనితో ఈ నెల 11న ఇండస్, అసుపత్రికి వచ్చారు. అతని వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు కిడ్నీ సమస్య బావించినట్లు తెలిపారు. ఆసుపత్రి నెఫ్రాలజీను వైద్యులతో పాటు యూరాలజిస్టు డాక్టర్ బానుమూర్తి ఆద్వర్యంతో ఆసుపత్రిలో ప్రప్రదమంగా అత్యున్నత సాంకేతిక విదానాలతో కిడ్నీ అవయవ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. దీనితో కోలుకున్న సింహచలు సోమ వారం క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణంరాజు మాట్లడుతూ అవయవ మార్పిడి శస్త్రచికిత్సలలో అత్యున్నత సాంకేతిక విదానాలతో నిర్వహిస్తున్నమని తెలిపారు. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలలో వేరు వేరు బ్లడ్ గ్రూప్‌నకు చెందిన వారిని అయినా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక పై ఆసుపత్రిలో కేడావలి ఆపరేషన్లను నిర్వహించ నున్నట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రాధాన్యతాపరంగా నిధులు ఖర్చు చేయండి

అంచనాలను ప్రాధాన్యత క్రమంలో విభజించి నివేదిక రూపంలో అందజేయాలని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యల కారణంగా జలయజ్ఞం పనులు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్తూ చేసే పనికి మంచి ఫలితం వచ్చేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## కశ్మీర్‌లో పర్యటించనున్న ఈయూపీ బృందం

ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. మెహబూబా ముఫ్తీ ట్విటర్ అకౌంట్‌ను ఇల్తిజా హ్యాండిల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం కశ్మీర్ విషయంలో అబద్ధాలు చెబుతోందని ఇల్తీజా ఆరోపించారు. రెండు నెలలకు పైగా కశ్మీరీ పౌరులు నిర్భంధంలో ఉన్నారని పేర్కొన్న ఆమె చాలా ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా ప్రభుత్వం స్థానిక మీడియాను బెదిరింపులకు గురిచేస్తోందని ఆమె ఆరోపించారు.

## విశాఖలో నర్సింగ్ స్టూడెంట్ సూసైడ్...

మృతదేహాన్ని కిందికి దించి కేజీహెచ్‌కు తరలించారు. నాన్ టీచింగ్ స్టాఫ్ వేధింపుల వల్లే శివలక్ష్మి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు వస్తుండటంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. అనకాపల్లికి చెందిన శివలక్ష్మి నర్సింగ్ మూడో సంవత్సరం జరుగుతోంది. మరో మూడు నెలల్లో కోర్సు పూర్తికానుందని, ఈలోగా తమ కూతురు ఇంతటి దారుణానికి పాల్పడుతుందని ఊహించలేదని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఆదివారం ఉదయం కూడా తమతో ఫోన్లో బాగానే మాట్లాడిందని, ఒక్కరోజులోనే విషాద వార్త వినాల్సి వస్తుందని ఊహించలేదని వాపోతున్నారు. శివలక్ష్మి ఆత్మహత్యపై విశాఖ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు రూ.20 వేలలోపు డిపాజిట్లు చెల్లింపు

ఆస్తుల వేలంలో జాప్యం జరుగుతున్నందున రూ.20 వేల లోపు డిపాజిట్లు చెల్లించి, వీలైనంత ఎక్కువ మంది బాధితులను ఆదుకోవాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలంటూ డీజీపీ, సీఐడీ అధికారులను ఆదేశిస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది. అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్దిరోజులకే బాధితులను ఆదుకునేలా మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేశారు. బాధితులకు చెల్లించడానికి రూ.1,150 కోట్లు కేటాయించారు.

ఏమిటీ అగ్రిగోల్డ్?

విజయవాడకు చెందిన అవ్వా వెంకటరామారావు, మరికొందరు కలిసి 1995లో అగ్రిగోల్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ స్థాపించారు. ఏపీతోపాటు మరో ఏడు రాష్ట్రాల్లో ప్రజల నుంచి భారీగా డిపాజిట్లు సేకరించారు. అధిక వడ్డీల ఆశ చూపించి, దాదాపు 32 లక్షల మంది నుంచి రూ.6,380 కోట్లు వసూలు చేశారు. వారికి భూములు ఇవ్వకపోగా, చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వలేదు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన భూములను విక్రయించి, తమకు డబ్బులు చెల్లించాలని గత టీడీపీ ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఫలితం లేకపోవడంతో ఉద్య మాలు చేశారు. తాము అధికారంలోకి రాగానే డిపాజిట్లు చెల్లిస్తామని, బాధితులను ఆదుకుంటా మని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి.. మాట నిలబెట్టుకుంటూ నిధులు కేటాయించారు.

## గ్రామ స్థాయిలో ఇసుక తవ్వకాలు సరళతరం

శాఖ కార్యదర్శి రామ్ గోపాల్ తెలిపారు. సోమవారం నాడు సచివాలయం నుండి ఇసుక అంశం పై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జిల్లాలలో పారే చిన్న తరహా నదులు ప్రవహించే ప్రాంతంలో ఇసుక లభ్యతను గుర్తించి, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇసుక విక్రయాలు జరపాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆవశ్యకతను బట్టి జిల్లా కలెక్టర్లు మూడవ ఆర్డరు రీచ్‌ల నిర్వహణకు ఎపిఎండిసి తరపున సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. గ్రామాలలో భవన నిర్మాణపనులు చేస్తున్న మేస్త్రీలు, కార్మికులు తమ వర్కు సైట్ కు అవసరమైన ఇసుకను కొనుగోలు చేయడానికి వెసులుబాటును ఇస్తున్నట్లు తెలిపారు. అయితే ఇసుక వినియోగదారులు ఈ ఇసుకను వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించుకోవాలని, వ్యాపారం చేయరాధని తెలిపారు. ఇసుకను నిలువ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం చట్ట విరుద్ధం అని తెలిపారు. ఇసుక ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించకుండా పోలీస్ శాఖ నిఘా ఉంచాలని తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ మాట్లాడుతూ కలెక్టరేట్ లలో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు రీచ్ ల నుండి స్టాక్ యార్డులకు ఇసుక సరఫరాను పర్యవేక్షించాలని తెలిపారు. స్టాక్ యార్డుల నుంచి రిటైల్ వినియోగదారులు సత్వరమే లిఫ్టింగ్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలోని శారదా, వరహా, తాండవ, గోస్తనీ నదుల పరివాహక ప్రాంతాలలో దాదాపు 25 చోట్ల ఇసుక లభ్యత ఉంటుందని తెలిపారు.

# 3 దశల్లో భూ రికార్డుల ప్రక్షాలన

శ్రీకాకుళం, : రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాలనను 3 దశల్లో చేపడుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రెవెన్యూ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సోమ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మే నెల నాటికి భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు పూర్తి స్థాయిలో తాజా పరచాలని అన్నారు. భూ రికార్డులను తాజా పరచుటను యజ్ఞంలా చేపట్టాలని చెప్పారు. తప్పులు లేని రికార్డు తయారు కావాలని, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి విజయవంతం చేయాలని అన్నారు. మొదటి దశలో డిసెంబరు నెల నుండి గ్రామ సభలు నిర్వహించి వివరాలు పక్కాగా తాజా పరచాలని చెప్పారు. జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో విపులంగా రికార్డులను పరిశీలించాలని సూచించారు.

# రాజీనామా పరిష్కారం కాదు ప్రజా సమస్యలపై పోరాడాలి

## వంశీ రాజీనామా లేఖపై స్పందించిన చంద్రబాబు




విజయవాడ: గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ రాజీనామా లేఖపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. వంశీ ప్రస్తావించిన అంశాలను ఉదహరిస్తూ చంద్రబాబు తిరిగి లేఖ రాశారు. వాట్సాప్ ద్వారా పంపిన మీ లేఖను అందుకున్నానని తెలిపారు. అలాగే కంటెంట్ కూడా చదివానన్నారు.

వైసీపీ నాయకులు మరియు కొంతమంది ప్రభుత్వ అధికారుల వల్ల రాజీనామా చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజల ప్రయోజనాల కోసం తిరిగి పోరాడాలని సూచించారు. మీపై పెట్టిన కేసు దురుద్దేశంతో కూడినదని చెప్పారు. అర్హత గల పేద ప్రజలకు వారి ఇంటి స్థలాన్ని క్రమబద్ధీకరించడం తప్పేమీకాదన్నారు. దీని ప్రకారం మన ప్రభుత్వం పేద, బలహీన, బలహీన వర్గాలకు అనుకూలంగా వ్యవహరించిందని గుర్తుచేశారు. ఈ విషయంలో రాజకీయాలను విడిచిపెడితే.. వైసీపీ ప్రతీకార రాజకీయ చర్యలను ఆపబోదన్నారు. రాజకీయాలకు రాజీనామా చేయడం లేదా నిష్క్రమించడం సరైన పరిష్కారం కాదని అభిప్రాయపడ్డారు. ప్రజలలో అవగాహన కలిగించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి రాజ్యాంగ విరుద్ధమైన, అప్రజాస్వామిక పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. ఈ పోరాటంలో నా వ్యక్తిగతంగా.. పార్టీ తరపున మేము మీకు అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులను ప్రస్తుత ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా వేధిస్తోందన్నారు.

ఈ వేధింపులను ఐక్యంగా ఎదుర్కొంటామని చంద్రబాబు చెప్పారు.

# భక్తి శ్రద్ధలతో అష్టోత్తర హనుమాన్ చాలీసా పారాయణ



చోడవరం: మండలంలోని లక్కవరం గ్రామం వెలమవీధి రామాలయంలో హనుమాన్ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం భక్తి, శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు. దీపావళి అమావాస్యను పురస్కరించుకుని మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 7 గంటల వరకు 108 తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసా పారాయణను భజన రూపంలో గానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వామి తాలూకా నాయుడు, సన్నిబాబు మాష్టారు, సత్యనారాయణ, రమణ, హనుమాన్ మాలధారులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండివో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన



చోడవరం: గ్రామ పంచాయతీలలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వమే నేరుగా వారికి జీతాలు చెల్లించాలంటూ స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు సోమవారం నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి పనిచేస్తున్నా చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు రాక అప్పులపాలు అవుతున్నామన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ప్రకటించిన 18 వేల వేతనం వెంటనే అమలు చేయాలని, బకాయి పడ్డ జీతాలు వెంటనే ఇవ్వాలని, 142, 132 జీవోలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మహిళా విభాగం జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి,చోడవరం మండల అధ్యక్షురాలు మండల బొద్దాన రామలక్ష్మి, అడ్డూరు, దుడ్డుపాలెం గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు జి.గంటన్న, బి.పైడిబాబు, జి.నాగరాజు, మట్టా పరదేశి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు లక్కవరం హైస్కూల్ విద్యార్థులు



చోడవరం: మండలంలోని లక్కవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న రాపేటి దుర్గా ప్రసాద్, సమ్మింగ మోహన్‌రావు, టర్రా యశ్వంత్ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అప్పలనాయుడు తెలిపారు. ఈ నెల 1న విశాఖపట్నం ఆర్.కె.బీచ్ వద్ద గల ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో జరిగిన జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఫ్రీస్టయిల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులు నవంబరు 1,2,3 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. స్విమ్మింగ్ పోటీలలో ప్రతిభకనబరచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జె.సుందర్ సింగ్,విద్యా కమిటీ ఛైర్మన్ కర్రి సింహాద్రప్పడు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# విఎంఆర్డిఏ గ్రీవెన్స్‌కు 8 వినతులు

- సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలి
- విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు



సిరిపురం: ప్రతి సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్ కు ఈ సోమవారం 8 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తుల పై తీసుకున్న చర్యలను వారం లోగా తెలియజేస్తామని కమిషనర్ పి. కోటేశ్వర రావు దరఖాస్తుదారులతో తెలిపారు. అందుకున్న దరఖాస్తులను సంబంధిత విభాగాధికారులకు అందజేస్తు వారం లోగా సమాధానాలను ఇవ్వాలని సూచించారు. లాండ్ పూలింగ్ పై తను గతంలో చేసిన దరఖాస్తులకు సమాధానాలు కోరుతూ కె.వి చౌదరి , చర్లోపల వుడా లాండ్ పూలింగ్ రైతులు లే అవుట్ అభివృద్ధి చెయ్యాలని కోరుతూ దరఖాస్తులు చేయగా తగు చర్య నిమిత్తం ఎస్టేట్ విభాగానికి దరఖాస్తులను పంపారు. . కూర్మన్నపాలెం రోడ్ విస్తరణ కోసం దామా సుబ్బా రావు , సైమన్ నగర్ ప్లాట్ ఒనర్స్ అసోసియేషన్ దారఖాస్తులు చేయగా ఎస్.ఇ రామ్మోహన్ రావు కు తగు చర్య నిమిత్తం దరఖాస్తులను అందజేశారు . వుడా ప్లాట్ నంబర్ .106 విజయనగరం నందు జరుగుతున్న అక్రమ భావన నిర్మాణాలను తొలగించాలని, తుంగ్లాం గ్రామ స్తులు సర్వే నంబర్ 64/1 ఎ , ఎల్‌పి నంబర్ 30/94, 1/2004 వివరాలను కోరుతూ డి.వి . మహేశ్ దరఖాస్తు చేయగా చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్ కు పరిశీలన కోసం పంపారు . కైలాసగిరి పై బరువులు తూచే యంత్రం ఏర్పాటుచేసుకొనుటకు అనుమతిని కోరుతూ ఎల్.వి. రవి దరఖాస్తు చేయగా సెక్రెటరీ ఏ. శ్రీనివాస్ కు పంపారు ఈ గ్రీవెన్స్ నందు సెక్రెటరీ చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈ ఈ మధుసూదన్, ఎలెక్ట్రికల్ ఇ, ఇ. పి. సోమశేఖర్ , ఎస్టేట్ ఏ.ఓ, సన్యాసి రావు, ఎఫ్.ఆర్.ఓ శ్యామ్ ప్రసాద్ తదితరులు హాజరైనారు.

# ఇగ్నోలో విజిలెన్సు వారోత్సవాలు

- 28 అక్టోబరు నుండి 2 నవంబరు వరకు
- ఈ సంవత్సరం ప్రధానాంశంగా సమగ్రత-ఒక జీవన విధానం
- విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీల నిర్వహణ
- సమగ్రతా ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ఉద్యోగులు




విశాఖ సిటీ: భారత ప్రభుత్వం, కేంద్ర విజిలెన్సు కమీషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 28 నుండి నవంబరు 2, 2019 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే విజిలెన్సు వారోత్సవాలు స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ప్రారంభమయ్యాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు తెలియజేసారు. ఈ సంవత్సరం సమగ్రత-ఒక జీవన విధానం అనే అంశాన్ని ప్రధానంగా తీసుకొని దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర సంస్థలలోనూ వివిధ కార్యక్రమాలు చేపడతారని, విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలోనూ, దాని పరిధిలోని అధ్యయన కేంద్రా లలోనూ విద్యార్థుల నుద్దేశించి వివిధ విద్యా విషయక పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విజిలెన్సు వారోత్సవాల ప్రారంభం సందర్భంగా 28.10.2019 న ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారుల చేత, ఉద్యోగులచేత సమగ్రతా ప్రతిజ్ఞను చేయించిన ఆయన, ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగులందరూ ఈ వారోత్సవాల ఉద్దేశ్యాన్ని గ్రహించి, కార్యాలయంలో గానీ, ఇతర ప్రదేశాలలో గానీ తమ దైనందిన కార్యకలాపాలలో నిజాయితీని, పారదర్శకతను పాటించి తద్వారా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే వ్యక్తిగత జీవితంలో గానీ కార్యాలయ విధుల్లోగానీ నిజాయితీగా మెలగడాన్ని పాటిస్తూ, ప్రోత్సహిస్తూ సమగ్రతను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కలెక్టర్‌కు 6 ఫోన్ కాల్స్

**ఫోన్ కాల్స్ స్వీకరించిన జెసి 2 సూర్య కళ**

**విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్**



కార్యక్రమానికి వచ్చిన ఫోన్ కాల్స్ కు జెసి 2 ఎం. వి. సూర్య కళ సమాధానాలిచ్చారు. రావికమతం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన గోవిందరావు ఫోన్ చేసి గిరిజనుల మైన తమకు సుమారు 70 ఎకరాలు భూములు ఉన్నాయని ఆన్లైన్లో తమ పేర్లు లేనందున దరఖాస్తు చేసుకున్నామని, అడంగల్ నకలు కొరకు కూడా నెల రోజుల 9చీూతం దరఖాస్తు చేశామని ఇంతవరకూ తమకు సమాధానం ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం చెంగల్రావు పేట ఏవిఎన్ కాలేజీ నుండి బి ఈశ్వరరావు ఫోన్ చేస్తూ 20 ఎ సిటీ బస్సు లేనందున హెచ్.బి.కాలనీకి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పునరుద్ధరించి వలసినదిగా కోరారు. విశాలాక్షి నగర్ నుండి రామన్ ఫోన్ చేసి వాలంటీర్ల ప్రవర్తన సరిగా లేదని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోటవురట్ల మండలం కైలాస పట్నం 9ప్రూమం నుండి ఎస్ వి పి ఎన్ ఆచార్యులు మాట్లాడుతూ సిట్ నకు తనను రెండు సార్లు పిలిచి నెం. 1042 పై విచారణ చేశారని ఇంతవరకూ సమాధానం లేదని తనకు వివరాలు అందజేయాలని కోరారు.

# ఎస్డీఐలో విజిలెన్స్ వారోత్సవాలు



విశాఖ సిటీ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఆరిలోవలో నిర్వహింపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో జాగరూకత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిగా అందరు విద్యార్థులు, అధ్యాపకులు, ఫలహార శాల, భద్రతా సిబ్బందితో డెప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ సి.వి.నరసింహ దాసు సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మితిమీరిపోయి, చీడగా తయారైన అవినీతిని అరికట్టడంలో యువతదే ప్రధాన పాత్ర అన్నారు. ఈ సంవత్సరాన్ని నైతికత-మన జీవన మార్గం అనే అంశంపై ప్రధానంగా అవగాహన కల్పిస్తున్నట్టు మేనేజర్ కిరణ్ కుమార్ తెలిపారు. వారం రోజులపాటు ప్రతిరోజూ, సంస్థలో వ్యంగచిత్రాలు, వ్యాసరచన, స్లోగన్లు, చర్చా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు వివరించి, ప్రతిఒక్కరూ పోటీలలో పాల్గొనవలసిందిగా కోరారు. కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి అన్నదానంనకు విరాళం



విశాఖపట్నం : అక్కయ్యపాలెం వాస్తవ్యులు సిహెచ్ వీరభద్ర రావు వారు నిత్య అన్నధానమునకు రూ. 1,00,000/-లు విరాళం చెక్కు రూపంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తికి అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు గారు పాల్గొన్నారు.

# గణపతిరాజుకు వర్సిటీ డాక్టరేట్

**అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యావిభాగం పరిశోధక విద్యార్థి డి.వి.ఎస్ గణపతి రాజుకు వర్సిటీ డాక్టరేట్ లభించింది.

విభాగ ఆచార్యులు టి.షారోన్ రాజు పర్యవేక్షణలో 'విశాఖ జిల్లాలో అమలవుతున్న సాక్షర భారత్‌కార్యక్రమంపై బోధకులు, అభ్యాసకుల అభిప్రాయాలు, ప్రభావం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. సాక్షర భారత్ కార్యక్రమం అమలు జరుగుతున్న విధానాన్ని తన పరిశోధనలో భాగంగా అధ్యయనం చేసి, సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో గణపతిరాజుకు డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.

## నేటి నుంచి మారికవలస బాలల గురుకులంలో సైన్స్ ఫెయిర్ ప్రారంభించనున్న గిరిజన శాఖ మంత్రి



మధురవాడ : మహా విశాఖ ఐదవ వార్డు పరిధి లో గల మారికవలస బాలల గురుకుల పాఠశాలలో నేటి నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించనున్నామని కన్వీనర్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఎనిమిది రకాల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని సుమారు 300 మంది విద్యార్థులకు పైగా పాల్గొననున్నారని అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు, కార్యక్రమాన్ని గిరిజన శాఖ మంత్రి పుష్ప శ్రీవాణి తో పాటు జిల్లా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసు రావు, ఇంఛార్జి మంత్రి కన్నబాబు ప్రారంభించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరి లక్ష్యమని డెయిరి మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. సోమవారం మండలంలో ముసలమ్మపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరికి పాలు పోసే 71 మంది పాడిరైతులకు రూ . 3 .55 లక్షల బోనస్ ను హెరిటేజ్ డెయిరి మేనేజర్ కూండ్రపు శేషు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన డెయిరిల కంటే అధిక ధరలను చెల్లిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో సంఘ అద్యక్షుడు డి అప్పడుదొర , సన్నిబాబు , అచ్చిబాబు ,సోంబాబు ,అప్పలరాజు తదితర రైతులు పాల్గొన్నారు .

# తండ్రిని మించిన పాలన అందిస్తున్నాడు జగన్

- ఇసుక సమస్య త్వరలోనే పరిష్కారం
- పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింథియా: తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత, డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డిని మించిన పాలనతో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతాడని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 47వ వార్డు గుల్లలపాలెం క్రీడామైదానం ప్రక్కన మాజీ ఎమ్మెల్యే, పశ్చిమవైకాపా సమన్వయ కర్త డా. మళ్ళ విజయప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మట్లాడారు. ముందుగా 45వ వార్డు నుంచి 49వ వార్డు పరిధిలో సుమారు 6.5కోట్లు వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపడుచు కన్నీరు కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఒక బెల్ట్ షాపులు లేకుండ చర్యలు తీసుకున్నారని అన్నారు. అదే విధంగా దశలవారిగా మద్యపాన నిషేదం జరుగుతొందన్నారు. నిరుపేదలు కన్న ఇంటి కళ నెరవేర్చడానికి రూ. 1.96ల ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. దీని భాగంగా రెండువేల ఎకరాల భూ సేకరణ జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి పాలనలో 25లక్షల ఇళ్ళు ఇస్తే అంతకు రెట్టింపు జగనన్నచేసి తండ్రిని మించిన పాలన సాగిస్తాడని అన్నారు. ఇసుక సమస్య అతి త్వరలోనే తీరుతుందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ తను ఎమ్మెల్యేగా ఉన్నకాలంలో గుల్లలపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్, చిల్డ్రన్ వార్డులను ఏర్పాటుచేస్తే, టిడిపి అధికారంలోకి రాగానే పట్టించుకోలేదని అన్నారు. అలాగే నీటి కష్టాలు ఎదర్కోకుండా ఉండేందుకు 24బై7 ప్రాజెక్ట్ కోట్ల రుపాయల ఖర్చు చేసి నిర్మిస్తే దానిని టిడిపి అటకెక్కించిందని అన్నారు. ఈ రెండు సమస్యలతోపాటు అలాగే ఇక్కడ ఉన్న కోరమండల్, హెచ్‌పిసియల్ పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉపాది కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి ముత్తంశెట్టిని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు బెహరాబాస్కరావు, గళ్లాశ్రీనివాసరావు, పొట్టిమూర్తి, ఉద్దా బాస్కరరావు,ఏసీపీ రామ్మోహన్‌రావు, ఎం.ఆర్.ఓ రమామణి, జెడ్సీ సింహాచలం, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఎన్నికలపై వ్యవసాయ ప్రభావం

మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తి, వ్యవసాయ సంక్షోభ ప్రభావం స్పష్టంగా వ్యక్తమయ్యాయి. మహారాష్ట్రలో అధికార కూటమి అధిక సీట్లు సాధించుకొని అధికారాన్ని కాపాడుకోగలిగినప్పటికీ, గతంలో పోలిస్తే సీట్ల సంఖ్య భారీగా తగ్గింది. హర్యానాలోనైతే 75 సీట్లు ఆశించిన బీజేపీ మెజారిటీకి అవసరమైన 46 స్థానాలు కూడా సాధించుకోలేకపోయింది. ఒకటి అరా మినహాయిస్తే పలు మీడియా సంస్థల ఎగ్జిట్ పోల్స్ బీజేపీ రెండు రాష్ట్రాల్లో విజయదుందుభి మోగిస్తుందని, భారీ సీట్లు సాధిస్తుందని వెల్లడించాయి. కాంగ్రెస్ పార్టీ నాయక త్వ సంక్షోభంలో పడి పోటీ ఇవ్వలేకపోతున్న భావన కలిగించాయి. మహారాష్ట్రలో ప్రతిపక్ష శిబిరం నుంచి భారీగా బీజేపీలోకి చేరికలు సాగుతున్నాయనే వార్తలు వెలువడ్డాయి. ప్రతిపక్షం నిశ్శేషమైందనీ, యుద్ధానికి ముందే ఓడిపోయిందనే అభిప్రాయం ఏర్పడ్డది. బీజేపీతో పోలిస్తే ప్రతిపక్షం బలహీనంగా ఉన్నమాట నిజమే. పోటీ అసమానుల మధ్య సాగినట్టు కనిపించింది. కానీ ఎవరు ఎంత బలవంతులనేది నిర్ణయించేది ఓటర్లే అనేది ఈ రెండు రాష్ట్రాల ఎన్నిక లు మరోసారి గుర్తు చేశాయి. బీజేపీకి సీట్లు మాత్రమే కాదు, ఓట్ల శాతం కూడా భారీగా తగ్గిపోయింది. గత లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని మొత్తం పది సీట్లను బీజేపీ గెలుచుకున్నది. ఒక్క సీటు తెచ్చుకోని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో అధికారం అందుకోవడానికి ప్రయత్నిస్తున్నది. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ పునాదు లు పదిలంగానే ఉన్నాయి. అధికార కూటమికి బలమైన పోటీని ఇవ్వడం విశేషం. హర్యానా శాసనసభలోని మొత్తం 90 స్థానాలలో 75 గెలుచుకోబోతున్నట్టు బీజేపీ నాయకు లు ప్రచారం సాగించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా బీజేపీ దాదాపుగా 70 స్థానాలు తెచ్చుకుంటుందని వెల్లడించాయి. కానీ నలభై స్థానాల దగ్గరే ఆగిపోయింది. బీజేపీ ఓట్ల శాతం భారీగా తగ్గిపోవడం కూడా గమనార్హం. లోక్‌సభ ఎన్నికల లో బీజేపీకి 58 శాతం ఓట్లు లభించాయి. ఈ సారి 36 శాతం మాత్రమే తెచ్చుకోగలిగింది. 22 శాతం ఓట్లు తగ్గడంతో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు పరాజయం పొందారు. హర్యానాలోని 31 అసెంబ్లీ స్థానాలలో జాట్‌లకు తిరుగులేని ఆధిపత్యం ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా కూడా రాజకీయంగా పట్టుగల సామాజిక వర్గమిది. ఈ జాట్ వర్గమంతా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించడమే ఆ పార్టీకి శాపంగా మారింది. బీజేపీ జాట్ వర్గానికి చెందని వ్యక్తిని ముఖ్యమంత్రి పీఠంపై ప్రతిష్ఠించడంలో తప్పేమీ లేదు. కానీ ఆ పార్టీ వ్యవహారసరళి ఒక సామాజిక వర్గాన్ని వ్యతిరేకిస్తూ, మిగతా కులాలను కూడగడుతున్న రీతిలో సాగింది. ఈ వైఖరే బీజేపీ ప్రాభవాన్ని దెబ్బకొట్టింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పుల్వామా, బాలాకోట్ ఘటనలను ప్రచారం చేసుకోవడం, జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయ కూటమి లేదా నాయకుడు కనిపించకపోవడం బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలలో ఈ జాతీయ అంశాలు ప్రాధాన్యం పొందుతాయా అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. ఈ సారి కూడా బీజేపీ కశ్మీర్ అంశాన్ని ప్రచారానికి ఎక్కువగా ఉపయోగించుకున్నది. కానీ అసెంబ్లీ ఎన్నికలలో మోదీ నాయకత్వం, దేశ భద్రత అనేవి ప్రధానాంశాలుగా ముందుకురాలేదు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో జరిగిన అసెం బ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ అస్త్రాలు పనిచేయలేదు. ప్రజల మనోభావాలను రెచ్చగొట్టడం ద్వారా మాత్రమే అధికారాన్ని కాపాడుకోవాలనే పోకడ ఎల్లవేళలా పనిచేయదని బీజేపీ పెద్దలు గ్రహించాలె. కులాల లెక్కలు కట్టి కూడగట్టడమనే పద్ధతి దీర్ఘకాలంగా పార్టీకి చెరుపు చేస్తుంది. దేశాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. వ్యవసాయ సంక్షోభం ఇందులో ప్రధానమైనది. గ్రామీణ ప్రాంతంలో సంప్రదాయ జీవన విధానం ధ్వంసమైంది. నిరుద్యోగం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో అనేక ఉద్యమాలు పుట్టుకవస్తున్నాయి. బీజే పీ ఇప్పటికైనా సామాజిక-ఆర్థిక సమస్యలపై దృష్టిసారించాలె. కాంగ్రెస్ పార్టీ కూడా నాయకత్వ లోపంతో ఎక్కువకాలం నెట్టుకురావడం తగదు. రాజకీయ పక్షానికి ప్రతి ఎన్నిక ఒక యుద్ధం వంటిది. ప్రతిదానికి తగిన వ్యూహంతో ముందుకురావాలె. కాంగ్రెస్ నాయకత్వం ఎన్ని తప్పులు చేసినా పార్టీ పునాది మాత్రం దృఢంగానే ఉన్నది. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో బీజేపీ తరపున అనేకమంది సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ పదహారు సభ ల్లో, అమిత్ షా 25 సభల్లో పాల్గొన్నారు. కానీ రాహుల్‌గాంధీ ఏడు సభల్లో మాత్రమే పాల్గొన్నా రు. పైగా ఆయన కార్యకర్తలను ఉత్తేజితులను చేయలేరనేది తెలిసిందే. సోనియాగాంధీ ఒక్క సభ లో కూడా పాల్గొనలేదు. కాంగ్రెస్ నాయకత్వం హర్యానాలో జేజేపీతో పొత్తు పెట్టుకోగలిగితే బీజేపీ స్థానాలు ఇంకా తగ్గిపోయేవి. దేశంలో ఒక బలమైన ప్రతిపక్ష కూటమి లోపం లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనే కనిపించింది. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీలు కృషిచేయాలె. ఇదొక ఎన్నికల అవసరంగా కాకుండా ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేదిగా భావించాలె.

# ప్రతి రైతుకూ రైతు భరోసా వర్తింపు

## జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం: జిల్లాలోని అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తిస్తోందని, ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదని జిల్లా కలెక్టర్ జె.నివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు, సంయుక్త కలెక్టర్ - 2 ఆర్.గున్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఏ.కల్యాణ్ చక్రవర్తి, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు టి.వేణుగోపాల్ పాల్గొని ఆర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గార మండలం ఆరంగిపేట నుండి సెలగల చిన్నవాడు మరియు బూర్జ మండలం కిలంత్రి నుండి పి.కృష్ణారావుతమకు ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కు ఆర్జీలను సమర్పించగా, కలెక్టర్ స్పందిస్తూ అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందుతుందని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతు భరోసాపై ఎటువంటి అపోహలకు తావులేదని, ఖచ్చితంగా ప్రతి రైతుకు అందుతుందని పేర్కొన్నారు. పొందూరు మండలం కింతలి నుండి తమ్మినేని హరిహరరావు కలెక్టర్ కు ఆర్జీని ఇస్తూ తన బావమరుదులు హత్యాయత్నం కు పాల్పడుతున్నారని, ఈ విషయమై తనకు రక్షణ కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్.కూర్మారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ టి.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.వి.ఆదిత్యలక్ష్మీ, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు టి.వేణుగోపాల్, బి.సి.కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకులు జి.రాజారావు, ఎస్.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సిహెచ్. మహాలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం.చెంచయ్య, మెప్మా పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్, ఏ.పి.ఎం.ఐ. పి ప్రాజెక్ట్ అధికారి జమదగ్ని, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు డా.వి.వి.కృష్ణ మూర్తి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు బి.జి.వి.ప్రసాద్, ఆర్.టి.సి పి.ఆర్.ఓ బి.ఎల్.పి.రావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా పథకాన్ని అర్హులకు అందచేయాలి

శ్రీకాకుళం: రైతుభరోసా పథకాన్ని అర్హులకు అందచేయడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు రైతుభరోసా, అగ్రిగోల్డ్ పథకాలపై చర్చించారు. అధిక సంఖ్యలో స్పందనకు ఈ రెండు విషయాలపై దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అందచేయడంలో అధికారులు చాలా అప్రమత్తంగా వుండాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు మాత్రమే వర్తింపచేయాలని సూచించారు. జిల్లాలో పేమెంట్లు రిజెక్ట్ అయినవి 17,929 వున్నాయన్నారు. పేమెంట్ జరిగినవి కూడా రిజెక్ట్ అయిన కేసులు కూడా వున్నాయని, వీటిని క్షుణ్ణంగా అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రతీ మండలంలోను ఇటు వంటి కేసుల వివరాల జాబితాలను తయారు చేయాలన్నారు. . రిజెక్టుకు గల కారణాలను తెలుసుకోవడానికి రైతులు తప్పని సరిగా బ్యాంకులకు వెళ్ళాలని చెప్పారు. వారి అక్కౌంట్లను ఏక్టివేట్ చేయించుకోవాలన్నారు. ప్రజలకు పథకాలపై అవగాహన కలిగించాలని చెప్పారు. ఈ నెల 30 నుండి ప్రతీ గ్రామంలోను గ్రామ సభలను నిర్వహించి, ప్రకజలకు విరివిగా అవగాహన కలిగించాలని చెప్పారు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో వారసునికి రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. ఇందు నిమిత్తం మిగిలిన ఇంటి సభ్యుల నుండి నోటరీ అఫిడవిట్ ను తీసుకోవాలన్నారు. కౌలుదారుల సిసిఆర్.సి. కార్డులను ఎట్టి పరిస్థితిలోను దుర్వినియోగ పరచుకోరాదని, అర్హులకు మాత్రమే రైతు భరోసా అందించాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, వారి దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం సాయమందిస్తుందని చెప్పారు.

# విభిన్నప్రతిభావంతులను ఆదుకుంటాం



శ్రీకాకుళం: విభిన్న ప్రతిభావంతులను అన్నివిధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వీరఘట్టం, సంతబొమ్మాళి, సంతకవిటి, శ్రీకాకుళం మండలాల నుండి విభిన్న ప్రతిభావంతులు విచ్చేసారు. తమకు ట్రైసైకిళ్ళను మంజూరు చేయాలని దరఖాస్తు చేసారు. సదరు వినతులను పరిశీలించిన అనంతరం తక్షణమే కలెక్టర్ స్పందించారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా వారికి ట్రైసైకిళ్ళను కలెక్టర్ మంజూరు చేసారు. వీరఘట్టం మండలం చలివెంద్రి గ్రామం నుండి ఎస్.రామయ్య, సంతబొమ్మాళి మండలం వెంకటాపురం గ్రామం నుండి కర్రి లచ్చయ్య, శ్రీకాకుళం మండలం ఇప్పిలి గ్రామం నుండి పెంట లక్ష్మణరావు, సంతకవిటి మండలం మండవకురిటి గ్రామం నుండి వనము రామారావులకు స్పందన కార్యక్రమం అనంతరం ట్రైసైకిళ్ళను జిల్లా కలెక్టర్ అందచేసారు. ఈ సందర్భంగా రామయ్య, లచ్చయ్య, లక్ష్మణరావు, రామారావు, తమకు ట్రైసైకిళ్ళను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు తమకు ఏ అవసరం వచ్చినా వేరొకరిపై ఆధారపడే వారమని ట్రైసైకిళ్ళను మంజూరు చేయడం ద్వారా ఎక్కడికైనా తాము స్వంతంగా వెళ్ళే అవకాశం కలుగిందని, తాము కూడా మిగిలిన వారిలా అన్ని పనులు చేసుకునే అవకాశం కలిగించినందుకు సంతోషం వ్యక్తం చేసారు.

## ఘనంగా అన్నవరం దేవస్థానం చైర్మెన్ కీ.శే. ఐ.వి. రామ్ కుమార్ 4వ వర్థంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వంశపరంపర్య ధర్మకర్త మరియు చైర్మన్ కీ.శే. ఐ.వి.రామ్ కుమార్ 4వ వర్థంతి సందర్భంగా సోమవారం అన్నవరం ఎస్సీ నాయ కులు మరియు గ్రామ పెద్దలు మరియు యూత్ సభ్యులు కీ.శే.ఐ.వి.రామ్ కుమార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యకరము లో టీడీపీ రాష్ట ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల. సతీష్ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానం వంశపర పర్య ధర్మకర్త మరియు చైర్మన్ కీ.శే. ఐ.వి.రామ్ కుమార్ అన్నవరం దేవస్థానం కి మరియు అన్నవరం గ్రామం మరియు పరిసర ప్రాంతాలకు ఎంతో గొప్పసేవ చేసారని తెలిపారు.అలాగే ఈయన విద్య,వైద్యం,త్రాగునీరు మరియు అన్నవరం గ్రామానికి చెందిన ఎంతో మందికి అన్నవరం దేవస్థానం పై ఉద్యోగాలు చేయడానికి వారి కుటుంబం వారు ఎంతో క ృషి చేసారని తెలిపారు. ఆయన అన్నవరం గ్రామానికి ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేసారు అని ముఖ్యంగా అన్నవరం గ్రామం అభివ ృద్ధి కి ఎంతో కృషి చేసారు అని కొనియాడారు.ఐ.వి.రామ్ కుమార్ గారు తనయుడు ఐ.వి.రోహిత్ తన తండ్రి లాగే తనవంతు క ృషిచేయాలనీ కోరారు.అలాగే ఐ.వి.రామ్ కుమార్ గారు చేసిన సేవలు మర్చిపోలేనివని అయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం మాదిగ పేట యూత్ సభ్యులు పలివెల.తలుపులు,గంపల. రాజేష్,పలివెల. కామరాజు,ఇండుగబిల్లి. రవి,మరియు యూత్ సభ్యులు పాల్గొని ఈ కార్యకరము జయప్రదం చేశారు.

# భీమిలి ఉత్సవాలకు స్థల పరిశీలన చేసిన మంత్రి అవంతీ



భీమునిపట్నం: బీచ్ రోడ్డులో 9,10 తేదీల్లో జరిగే భీమిలి ఉత్సవాల గురించి పర్యాటక శాఖ మంత్రి మరియు భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి. శ్రీనివాసరావు సోమవారం. స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్స వాలు తగరపువలసలో ప్రారంబోత్సవ కార్యక్రమం, భీమిలిలో ముగింపు ఉత్సవ కార్యక్రమం జరుగుతాదని, ఈ యొక్క ఉత్సవాలలో క్రాఫ్ట్ బజార్, ఫుడ్ కోర్ట్, టెంపుల్స్ నమూనాలు, చరిత్ర కట్టడాలపై అలంకారణ, స్థానిక కళాకారులని ప్రోత్సహిస్తూ సంస్కృత కార్యక్రమములు. అలాగే విద్యార్థులతో రక రకాల వేషదారులతో ఉత్సవాల కర్నివల్, అలాగే సినీ రంగ కళాకారులు, మరియు ఈ యొక్క ఉత్సవాలకు అతిథులుగా డిప్యూటీ సి.ఎం పుష్ప శ్రీవాణి, మంత్రులు ధర్మాన కృష్ణ ప్రసాద్, బొత్స సత్యనారాయణ , అలాగే రాజ్య సభ సబ్యులు విజయ్ సాయి రెడ్డి , జిల్లా ఎం.ఎల్.ఎ.లు, జిల్లా ఎం.పి లు జిల్లా పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో భీమిలి నియోజవర్గ మూడు మండలాల ఎం ఆర్ ఓ లు, ఎం. పీ. డి.ఓ లు టూరిజం అధికా రిని పూర్ణిమ,జోనల్ కమిష నర్ సి హెచ్ గోవింద రావు, వైసీపీ నాయకులు భీమిలీ నియోజకవర్గ ఇంఛార్జి మహేష్, పెద బాబు, కోరాడ. వెంటరావు, గాడు వెంకటప్పుడు, మణి శంకర్ నాయుడు, మైలపల్లి. షణ్ముఖరావు, అల్లిపిల్లి నర్సింగరావు, వాసు పల్లి కొండబాబు,మైలపల్లి. లక్ష్మణ రావు. కరుణాకర రెడ్డి, జీరు. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంబాబు , గుండాసు మదునాయడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెపై హైకోర్టు విచారణ వాయిదా

హైదరాబాద్: ఆర్టీసీ సమ్మెపై విచారణ నేటికి వాయిదా పడింది. మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. అయితే బుధవారం నాటికి వాయిదా వేయాలని ప్రభుత్వం కోరంగా న్యాయస్థానం కుదరదని తేల్చి చెప్పింది.

# ఆమ్రపాలి ఇక కేంద్ర సర్వీసులకు

హైదరాబాద్: తెలంగాణ క్యాడర్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి ఇకపై కేంద్ర సర్వీసుల్లో పనిచేయనున్నారు. దిల్లీలోని కేబినెట్ సెక్రటేరియట్ లో డిప్యూటీ కార్యదర్శిగా ఆమెను కేంద్రం డిప్యుటేషన్ పై నియమించింది. ఆమ్రపాలి తెలంగాణ క్యాడర్‌కు చెందిన 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. వికారాబాద్ సబ్ కలెక్టర్ గా, రంగారెడ్డి జిల్లా జేసీగా సేవలందించారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత ఆమ్రపాలి పదోన్నతి పై వరంగల్ అర్బన్ కలెక్టర్ గానూ పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిణిగా పనిచేస్తున్న విషయం తెలిసిందే.



# సంపదలను ప్రసాదించే శివుడు



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

**ఆపదలు తొలగించే అమ్మవారు**

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.

# జోన్-1 స్పందనకు 9 వినతులు



మధురవాడః మహా విశాఖ జోన్ వన్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించారు.

జోన్ వన్ పరిధిలో ఉన్న వార్డులలో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకి వినతులు అందాయి. పీఎం పాలెం లక్ష్మీవాని పాలెం సమీపంలో నున్న నూతనంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను తక్షణమే మూసి వెయ్యాలని కాలనీ వాసులు జోనల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు. 5 వ వార్డ్ పరిధిలో గల బింద్రానగర్ కాలనీలో పార్కుల్లో మొక్కలు తొలగించాలని వినతిపత్రం అందించారు, అలాగే నాలుగైదు వార్డుల్లో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులూ కోరారు. ఈ సందర్భంగ జోనల్ కమిషనర్ బి రాము మాట్లాడుతూ స్పందన లో వస్తున్న వినతులను ఆయా సంబంధిత అధికారులను వెంటనే పరిష్కారమార్గంగా చర్యలు తీసుకోవాలని మరోసారి ఆ సమస్యపై అర్జీదారుడు వినతి పత్రం పట్టుకొని రాకుండ ఉండేలా పనులు పూర్తి చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోన్ వన్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ హరి దాసు, ఏ ఎం ఎచ్ ఓ జయరాం, ఇతర విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25 మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## మండల కేంద్రంలో కానరాని దీపావళి కళ

కొయ్యూరు : మండలంలో. దీపావళి కాంతులు కరువ్వాయి. ప్రతీ ఏటా దీపావళి వచ్చిందంటే, పిల్లలకు పెద్దలకు కు పండగే పండగ. అయితే ఈ సంవత్సరం, మండల కేంద్రం ఆనుకొని సుమారు 50 గ్రామాల ప్రజలు ప్రతి ఏటా, కొయ్యూరులో బాణాసంచా కొనుక్కొని, వారి వారి గ్రామాల్లో దీపావళి పండుగను ఘనంగా జరుపుకునేవారు. అయితే ప్రభుత్వ ఆదేశాలను పాటించాలంటూ, బాణాసంచా వ్యాపారస్తులకు, అనుమతులు ఉండాలని, అనుమతులు లేకుండా బాణాసంచా అమ్మితే, కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూరు పోలీసులు చెప్పడంతో, మండల కేంద్రంలో, బాణసంచా వ్యాపారస్తులు షాపులు పెట్టకపోవడంతో, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు నిరాశ చెందారు. దీంతో మండల కేంద్రంలో, చుట్టుపక్కల గ్రామాల్లో గాని దీపావళి కాంతులు కనపడక పోవటంతో, దీపావళి వాతావరణం కనుమరుగయింది.

### దేవరాపల్లి-ఆనందపురం రోడ్డులో ట్రాక్టర్ బోల్తా - వాహనాల రాకపోకలకు అంతరాయం



దేవరాపల్లి : దేవరాపల్లి -ఆనందపురం రోడ్ లో ప్రజాపంపిణీ సరుకులు రవాణా చేస్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ రోడ్డులో నల్లబిల్లి దాటిన తర్వాత ఈ ప్రమాదం జరగడంతో ఆ మార్గం గుండా పోయే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, స్థానికులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య తరుచు ఈ రోడ్డులో సంభవించడంతో నిత్యం ప్రయాణం చేసే వాహన దారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ రోడ్డు పరిస్థితలను మార్చే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని వందల ప్రజలు కోరుతున్నారు.

### నవ బాలల సమాజ నిర్మాణానికి దాతలు సహకారం అవసరం

**చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు డా.గొండు సీతారాం**



విశాఖపట్నం: అనాధ, వీధి బాలల్లోని ఆత్మన్యూనత కలగకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ ఎంతో కొంత సాయం ఏ రూపంలో చేయగల్గినా నవబాలల సమాజం నిర్మించవచ్చని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం న్నారు. ఎంవీపీ కాలనీలోని 'జనరేషన్ యువ' వీధిబాలల వసతి గృహంలో చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ శాఖ మరియు చైతన్యనగర్‌కు చెందిన విద్యావేత్తలు షణ్ముఖరావు, చిన్నారి భావన, విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో వసతి గృహంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న దీపావళి సంబరాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గృహంలోని బాలలకు వివిధ ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు, ఫ్యాన్సీడ్రెస్‌ల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి వారిలోఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేయడంతో కేరింతలతో దీపావళి, మతాబులు, చిచ్చుబుడ్లు, పిల్లలతో కాల్పించి వారి మొహాల్లో చిరునవ్వులు పూయించారు.

### వివేకానంద విద్యా సంస్థలో సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు

జగ్గంపేట : జగ్గంపేటలోని శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో మహిళావిద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆమె భారత్ వచ్చిన తరువాత బాలికల విద్య కోసం 1898లో పాఠశాలను ప్రారంభించారన్నారు.

### ఎన్టీపీసీలో విజిలెన్స్ అవగాహన సదస్సు



పరవాడ : నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపిసి)లో సోమవారము విజిలెన్స్ అవగాహన సదస్సులు ప్రారంభ మైయ్యాయి. ఈ కార్యక్రమానికా ముఖ్యఅతిథిగా ఎన్టిపిసి సిజిఎమ్ వి.సుదర్శన్ బాబు హజరై అదికార్లుచేత ప్రతిజ్ఞ చేయించారు. నిజాయితీ ఒక జీవనశైలిగా తెలిపారు.

# డంపింగ్ యార్డుల సంగతేంటి..?



అరకులోయ : మన్యం 11 మండలాల్లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న హయంలో సంపద కేంద్రాలు (చెత్త సేకరణ నుండి ఎరువు తయారు చెయ్యడం కొరకు) ఒక్కొక్క డంపింగ్ యార్డుకు ప్రభుత్వం సుమారు 10 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అయితే మన్యం 11 మండలాల్లో కొన్ని చోట్ల నిర్మాణం పూర్తిగా చేశారు. కొన్ని చోట్ల పిల్లర్ దశలోనే ఉండిపోయాయి. మరి కొన్ని చోట్ల అయితె పిల్లర్స్ దశ లేదు.బేస్ మెంట్ లేదు.దీనిలో కాంట్రాక్ట్ పని విషయంలో కొన్ని మండలాల్లో సంబందిత ఉపాధి హామీ అధికారి ఇంజ నీరింగు కన్సల్టెంటులే వారే గుత్తేదారులు ఉండి ఈ డంపింగ్ యార్డుల నిధులు బిల్లులు మార్చుకొని తినేశారని ప్రజల ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఆనాటి పంచాయతీ సంబంధిత సర్పంచులు, ఎంపీటీసీలు కూడా అని ప్రజలు ఆరోపిస్తూన్నారు. ఈ డంపింగ్ యార్డుల నిధులు ఏమయ్యాయి అసలు ఎవరెవరు ఈ డబ్బులు కాజేసి ధర్జగా ఉన్నారు. వీటిపైన జిల్లా అధికారులు ఎంతైనా దృష్టి సారించవలసిన బాధ్యత ఉందని ఆ దుర్వినియోగం డబ్బులు వెనక్కి తెప్పిస్తే పంచాయతీలో ఏదో పనికి ప్రజలకు ఉపయోగం పడుతుందని అరకులోయ మన్యం 11 మండలాల గిరిజనులు అంటున్నారు.

# భక్తి శ్రద్ధలతో దీపావళి పండుగ



సబ్బవరం : సబ్బవరం మండలంలోని 24 పంచాయితీల్లో ప్రతీ ఇంటి వద్ద ఆదివారం రాత్రి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేసి దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. దీపం జ్యోతి పరబ్రహ్మ, దీపం సర్వత మోహరమ్, దీపేన సాధ్యత్ సర్వమ్,సంధ్యా దీపం నమామ్యహమ్, దీపం పరబ్రహ్మ స్వరూపం, అజ్ఞానం అనే చీకట్లను తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించేది దీపం. నరకచతుర్థశి తర్వాత రోజు వచ్చే దీపాల పండగ దీపావళి అని తెలిపారు. దీపావళి రోజున మహాలయ పక్షంలో స్వర్గం నుండి దిగి వచ్చి భూలోకంలో తిరిగే పితృ దేవతలు ఈ రోజున పితృ లోకానికి తిరిగి వెళతారని వారికి వెలుతురు చూపించడం కోసం అలా అందరూ ఆరుబయట చెరకుగడలు గోవు పుల్లలకు ఒత్తులు చుట్టూ దీపాలు వెలిగించి చూపించడం ఆచారంగా వస్తుందని తెలిపారు.

ఇలా ఒకే ఇంటి పేరు ఉన్న వారు అందరూ కలిసి దీపావళి పండుగ పిల్లలు,పెద్దలు ఎంతో ఆనందోత్సాహాలు నడుమ పండుగ చేశారు.

## ప్రముఖ పాత్రికేయులు చక్రవర్తుల రాఘవాచారి మృతికి సంతాపం



అనంతగిరి : ప్రముఖ పాత్రికేయులు మాజీ విశాలాంధ్ర ఎడిటర్ చక్రవర్తుల రాఘవాచారి మృతికి అనంతగిరి ఏపీయూడబ్ల్యూజె సభ్యులు సంతాపం ప్రకటించారు. ప్రముఖ పాత్రికేయులు సీనియర్ జర్నలిస్టు విశాలాంధ్ర మాజీ ఎడిటర్ చక్రవర్తుల రాఘవాచారి గతకొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతతో హైదరాబాద్ ప్రయివేట్ ఆస్పత్రులో చికిత్స పొందుతూ ఈ ఉదయం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు అనంతగిరి ఏపీ యూ డబ్ల్యూ జె యూనియన్ అద్యక్ష, కార్యదర్శి చందూ పట్నాయక్, వెంకటేశ్వరరావు, ఆద్వర్యంలో మిగతా సభ్యులందరూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండటానికే ఆనంద వేదిక



కొయ్యూరు : మండల కేంద్రంలో బాయ్స్ 1 స్కూల్లో లో ఆనంద వేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలో లో పలు స్కూల్ జిపిఎస్ స్కూల్, ఎంపీపీ స్కూల్, పలు స్కూల్‌ల ఉపాధ్యాయులుకు, శిక్షణా తరగతులును నిర్వహించారు. విద్యార్థులు చదువులో, ఒత్తిడికి గురికాకుండా, మానసిక ఉల్లాసం కోల్పో కుండా ఉండటానికే ఈ ఆనంద వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని, ఎంఈఓ బొడెం నాయుడు తెలిపారు. ఆనంద్ వేదిక విద్యా ప్రణాళికలో భాగంగా, 1 ధ్యాన ప్రక్రియ 2 కథలు విలువలు 3 కృత్యా నిర్వహణ విలువలు 4 భావ వ్యక్తీకరణ విలువలు, భావోద్వేగ ప్రవర్తన మార్పులపై ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు కోస్ట్ డైరెక్టర్ ఎం ఈ ఓ బోడెం నాయుడు తెలిపారు. డిఆర్‌పి, ఎం.నాగేశ్వరరావు, డిపీలు ప్రసాద్ పాల్గొని శిక్షణా తరగతుల్లో, ఉపాధ్యాయులకు, 28,29 తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహిం చడం జరుగు తుందని వివరించారు. ప్రైమరీ స్కూల్ ఉపాధ్యా యులు మూడవ తరగతి నుండి, ఐదవ తరగతి వరకు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ స్కూల్ గేమ్స్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



అనకాపల్లి : కశింకోట మండలంలో కన్నూరు పాలెం గ్రామంలో వైఎస్ఆర్ స్కూల్ గేమ్స్ సోమవారం ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి, శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్, గ్రామంలో జిల్లా పరిషత్ పాంశాలలో ఈ పోటీలను ప్రారంభించారు. సిఎం కప్ ఖో ఖో ఎంపికకు జిల్లాలోని పలు పాఠశాలల నుండి క్రీడాకులు పాల్గొన్నారు. 350 పాఠశాలలకు చెందిన విద్యార్దులు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే అమర్‌నాథ్, ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాదాన్యత ఇస్తున్నాయని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా స్ఫూర్తిని నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్దిని, విద్యార్దులకు ఒత్తిడి లేని విద్య అందించాలని ఉద్దేశ్యంతో ప్రతీ శనివారం నో బ్యాగ్ డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించడం ద్వారా శారిరక ఆరోగ్యం పొందడమే కాక, భవిష్యత్‌లో క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ముందుగా విద్యార్దులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహిం చారు. అధికారులు ప్రజా ప్రతినిధులు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, మళ్ల బుల్లిబాబు, దంతులూరి శ్రీధర్‌రాజు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొర్లి సూరిబాబు, జిల్లా వ్యాయమా ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుడు, విద్యార్దిని, విద్యార్దులు స్దానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జోనల్-4 కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఫిర్యాదులు సమస్యల పరిష్కారం నిమిత్తం 7 వినతులను ఆర్జీదారులు జడ్సీ పి. సింహాచలంకు అందజేశారు. కార్యక్రమంలో వచ్చే ఆర్జీల పరిష్కారానికి అధికారులు త్వరతగతిన స్పందించాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఏపీ రామనారాయణ, మురళీ, ఏఎంహెచ్ఓ రాజేష్, ఏసీపీ హరిబాబు, ఇంజనీరింగ్ ఏఈ గుప్తా, వాటర్ సప్లయ్ ఏఈలు సుబ్బారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.**



## పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి 8 అర్జీలు



పెద్దాపురం : పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చినట్లు కార్యాలయం కార్యనిర్వాహక అధికారి పి.చిన్నారావు తెలిపారు. వీటిలో పెద్దాపురంలో ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న ధూళిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఒకటి,దోబీ ఖానా అన్యాక్రాంతానికి గురవుతుందని అరికట్టాలని ఒకటి, మున్సిపల్ కుళాయిని విని యోగించుకోకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఒకటి, డి-ఫామ్ పట్టాలో పేరు మార్చమని ఒకటి,డి ఫామ్ పట్టా ఇప్పించమని ఒకటి,పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించమని ఒకటి, పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించమని ఒకటి, ప్రభుత్వ చెరువును అన్యాక్రాంతం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఏవో తెలిపారు.

## 150 రోజులలో ప్రభుత్వం ఏమి సాధించింది?

అనకాపల్లి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి 150 రోజుల లో ఏమి సాధించింది అని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల5 సీతారాం ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవరత్నాలు హామీ అమలు చేయడమే తన ధ్యేయం అని పదే పదే చెప్పే ముఖ్యమంత్రి జగన్ లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ప్రజలను మ బ్య పెట్టేందుకు మాత్రమే పథకాలు ప్రారంభించి వాటికి ఈ నెల, ఆ నెల నుండి లబ్ధిదారులకు అందిస్తామని తెలుపుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ నవ రత్నాలు అమలు చేయాలంటే సుమారు 11 వేల కోట్ల రూపాయలు అవసరమని అవి ఎక్కడ నుండి తీసుకొస్తారని ప్రశ్నించారు. మద్యం పాలసీ తీసుకొచ్చి 20 రూపాయలు అదనంగా అమ్ముతున్నారు అని ఎందుకంటే ధరలు పెంచడం వల్ల మద్యం తాగే వారి సంఖ్య తగ్గి పోతుందని చెపుతున్నారు అని అలా ఐతే ఇప్పటి వరకు ఎంత మంది మద్యానికి దూరం అయ్యారు లెక్కలు చూపించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేరడం, కూలీ నాలి చేసుకునే వారికి ఆర్థిక భారంగా మారిందని ఎద్దేవా చేశారు. పేద వారి జీవితాలు బాగుపడాలంటే సంపూర్ణ మద్యపాన నిషేదం ఒకటే మార్గమన్నారు. ఇసుక పాలసీ లో ఈ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వం అర్థం కాలేదని. వైసీపీ ప్రభుత్వ పుణ్యమా అని రాష్ట్రం లో దీపావళి పండుగ అయినప్పటికీ ఆ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక డబ్బులు లేక కనీసం కొవ్వొత్తి కూడా వెలిగించ లేని దుస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

## పూర్వ వైభవం తెచ్చేవిధంగా భీమిలి ఉత్సవ్ : మంత్రి అవంతి



భీమునిపట్నం: భీమిలి విశిష్టతను దేశవ్యాప్తంగా తెలిసే విదంగా భీమిలీ ఉత్సవ్ కార్యక్రమాలు జరపాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులతో మాట్లాడారు అనంతరం భీమిలీ, పద్మనాభం, ఆనందపురం మండలాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలీ ఉత్సవ్ కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఉత్సవాలు నవంబర్ 9, 10 తారీఖులలో రెండు రోజులు 9వ తారీఖున ప్రారంభోత్సవం తగరపువలసలోని 10వ తారీఖున ముగింపోత్సవం భీమిలీ లో జరిగే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుట్ బాల్ ,క్రికెట్, పడవల పోటీలు, మహిళలకి ముగ్గుల పోటీలు నిర్వహించండం ద్వారా నియోజక వర్గంలో గల ప్రజలందరూ పాల్గొనే విదంగా ఈ ఉత్సవాలు మునుపెన్నడూ జరగని విదంగా తీర్చి దిద్దుతామని అన్నారు. అలాగే తగరపువలస దగ్గరలో ఆనందపురం , పద్మనాభం మండలాలలో గల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొనే విదంగా తగరపువలసలో కూడా ఉత్సవాలు జరపాలని ఇది శ్రమతో కూడుకున్నదయిన పర్యాటక రంగంలో భీమిలీకి పూర్వ వైభవం తెచ్చే విదంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలని అందుకే అన్ని పార్టీల వారి నుండి ప్రజల నుండి సలహాలను తీసుకొనే విదంగా మండల కార్యాలయంలో ఒక డెస్క్ ను ఏర్పాటు చేసి ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. పర్యాటక రంగ అభివృద్ధి అధికారి పూర్ణిమా దేవి మాట్లాడుతూ భీమిలీ బీచ్ లో ఈ ఉత్సవాలకు సంబంధించి అనేక రకాల స్టాల్లను, ఫుడ్ కోర్టులను, దేవాలయ నమూనాలను, అలాగే అందర్నీ ఆకర్షించే విదంగా ఎమ్యూజిమెంట్ పార్క్ వగైరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఎం.ఆర్ ఓ. వెంకట ఈశ్వరరావు, జోనల్ కమీషనర్ గోవిందరావు, పర్యాటక రంగ అభివృద్ధి అధికారి పూర్ణిమా దేవి, భీమిలీ, ఆనందపురం, పద్మనాభం మండలాల ఎం.పి.డి.ఓలు మరియు ఇతర అధికారులు వైఎస్సార్ పార్టీ భీమిలీ నియోజకవర్గ ఇంఛార్జి మహేష్, పెదబాబు,కోరాడ. వెంటరావు, గాడు వెంకటప్పుడు, మణిశంకర్ నాయుడు, మైలపల్లి. షణ్ముఖరావు, అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, కరుణాకర రెడ్డి,జీరు. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంబాబు, గుండాసు మదునాయడు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలాధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ



విశాఖపట్నం : మండల కాల మహా అన్న ప్రసాద వితరణ మహో త్సవాన్ని ఈ నెల 29 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తుల కోసం నలభై ఒక్క రోజుల పాటు కార్యక్రమాన్ని రైల్వే న్యూ కాలనీ లోని దొండపర్తి దరి వైర్లెస్ కాలనీ వద్ద గల కోదండ రామ దేవాలయ ప్రాంగ ణంలో శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు ఆలయ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, చారిట బుల్ ట్రస్ట్ స్థాపకులు కె. శ్రీను, అధ్యక్షుడు కంచుమూర్తి రమణ మూర్తిలు పేర్కొన్నారు. ఆలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించిన భక్తుల కోసం ఈ అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ చేతన్ కుమార్ శ్రీవాత్సవ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి దాతలు సహాయం అందించాలన్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని వారు కోరారు. ఈ విలేకరుల సమా వేశంలో ఆలయ, పనితీరులు వి.శ్రీనివాసరావు రవి సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ, ట్రస్టు ప్రతి నిధులు జి.శ్రీనివాసరావు, రవి, మన్మధ, కె. అప్పారావు, కోటేశ్వర రావు, అవతారం, లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక లోపంతో రైతు భరోసాకు చిల్లు

**- ఆందోళనలో రైతు కుటుంబాలు - సవరణ కోసం అధికారుల పాట్లు - డి-పట్టాదారులుకు అందని సాయం**



దేవరాపల్లి : చిల్లులు పడిన మట్టి కుండ లో నిలిచిన నీరు ఎంతో... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా కూడా అంతే నని రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అర్హులైన రైతులకు కూడా ఈ పథకం వర్తించక నానా అవస్థలు పడు తున్నారు. సాంకేతికలోపం పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రైతు భరోసా తమకు అందుతుంది లేదో అన్న ఆందోళన రైతులను వెంటాడుతుంది. రైతు భరోసా దక్కించుకోవాలన్న ఆశతో అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ చుట్టు ప్రదర్శనలు చేస్తున్నారు. అయితే సాంకేతిక లోపం కారణంగా రైతులు పేర్లు నమోదు కావడం లేదని అధికారులు చెప్పడంతో రైతులకు ఈ భరోసా పై ఆశలు సన్నగిల్లుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకున్న విఆర్వోలు చిన్న చిన్న కారణాలు చూపి సొమ్ము చేసుకుంటున్నారు. 17 వేల 763 మంది పట్టాదారు పాసు పుస్తకాల కలిగి ఉన్న వీరి లో మొదటి విడతగా 6863 మందికి రైతులకు రైతు భరోసా సొమ్ము జమ అయిందని రెండో విడతలో 1500 నుంచి 2000 పట్టాదారు లకు సొమ్ము జమ అయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య తెలిపారు. మండలంలో కౌలు రైతులకు కేవలం 23 మందికి మాత్రమే ఈ సొమ్ము జమ అయిందన్నారు. ఆధార్ రాంగ్ సీడింగ్ లో ఇప్పటివరకు 6400 మంది రైతుల పేర్లు ఉన్నాయని వీటిలో 50 శాతం మంది రైతులకు ఈ భరోసా అందే అవకాశం ఉందని ఆమె వివరించారు. ఏదైతే పాదయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే ఆశయంతో పాదయాత్ర లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ రైతు భరోసా అర్హులైన రైతులందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. డి- పట్టా పొందిన దళితుల పరిస్థితి మరీ దారుణం: అట్టడుగు వర్గాల ప్రజలకు అందించిన డి-పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన దళితుల పరిస్థితి కూడా మరీ దారుణంగా తయారయింది. పిఎం కిసాన్- ఏపీ రైతు భరోసా వీరికి చోటు దక్కలేదు డి- ఫారం పట్టాలో ఆధార్ సీడింగ్ అయి ఉన్న ఇంతవరకు రైతు భరోసా అందకపోవడంతో వారు లబోదిబో మంటున్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో సమావేశం



భీమునిపట్నం: స్థానిక. టిడిపి కార్యాలయం లో భీమిలి డివిజన్ అధ్యక్షు డు గంటా నూకరాజు మరియు డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివి జన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక్క భీమిలి డివిజన్ లొనే ఎన్. టి.ఆర్. హౌసింగ్ పథకం ద్వారా 1050 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 800 ఇండ్లు ఐదు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి పేదవారి సొంతింటి కల నెరవేర్చడానికి బాటలు వేశా మని, వై.సి.పి. ప్రభుత్వం ఏర్పాటు చేసి 5 నెలలు గడిచినప్పటికి గత ప్రభుత్వ కాలంలో పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లు ఒక్కటి కూడా మంజూరు కాకపోగా, కొత్త హౌసింగ్ ప్రారంభం కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పేదల ప్రభుత్వం వచ్చిందని చెప్పుకొనే వైసీపీ నాయకులు పేదవారి సంక్షేమం కోసం ఈ ఐదు నెలల కాలంలో ఒక్క పథకం కూడా పెట్టగపోగా, గత తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజా రంజ కంగా ఉన్న పథకాలను మూసివేయడమే పనిగా పెట్టుకున్నారనీ అన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో ఒక్కొక్క ఇంటికి 2.5 లక్షల రూపాయలు వచ్చేదని, హౌసింగ్ ఇల్లు కోసం ఉన్న పూరి గుడిసెను తీసివేసి, అద్దె ఇంట్లో భార్యా బిడ్డలతో ఉంటున్నారని, ఒకపక్క ఇల్లు పూర్తి కాక, మరోపక్క ఇంటి అద్దె చెల్లించుకోలేక, కార్మికులకు పనులులేక పేద ప్రజలు అల్లాడుతున్నారని, వీరిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే హౌసింగ్ బిల్లులు విడుదల చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు. వాలంటీర్లు నిజమైన లబ్ధిదారుల యొక్క వివరాలు సేకరించి కార్యాలయంకి సబ్మిట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, యోగీశ్వరావు, రమణ, సంజీవకుమార్, శ్రీనివాసరావు, జోగారావు, కనకల అప్పలనాయుడు, వెంకటేష్, పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను స్వరూపానంద జన్మదిన వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానం

**పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్**



సబ్బవరం : రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను శారదా పీఠాధిపతి స్వరూపానంద జన్మదిన వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించిన పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఆహ్వాన పత్రాన్ని అందజేసారు.సోమవారం ఉదయం ఎమ్మెల్యే అధీప్‌రాజ్ విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము ఇతర నాయకులు శ్రీకాకుళంలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి స్వరూపానంద జన్మదిన వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఆయన స్వామి స్వరూపానందేంద్ర స్వామి వారి శారదా పీఠం విశేషాలు అడిగి తెలుసుకున్నారు. వారి ఆహ్వానాన్ని స్పీకర్ తమ్మినేని సీతారామ్ మన్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జ్ ముమ్మన దేముడు, సబ్బవరం మండల మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు పైల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ సిబ్బంది సమావేశంలో అసంతృప్తి



పెద్దాపురం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పెద్దాపురం నియోజకవర్గ, గ్రామ సచివాలయ సిబ్బంది, శిక్షణా కార్యక్రమంలో హాజరైన ఉద్యోగులు, గ్రామ సచివాలయ సిబ్బంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండీవో రమణారెడ్డి, సామర్లకోట ఎండీవో స్వప్న, ఏపీఎం అధికారి సూర్యనారాయణ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ కె.రామ్మోహనరావు, వెలుగు కో ఆర్డినేటర్ కె.తౌడ హాజరైనారు. ఈనెల 21వతేదీ నుండి 26వతేదీ వరకు గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రాథమిక శిక్షణ కార్య క్రమములో సచివాలయ సిబ్బంది, నిర్వహిం చవలసిన విధులు, విధి, విధానం గురించి సమా వేశంలో అధికారులు వివరించారు. అయితే ఇదే సమావేశంలో ప్రభుత్వానికి సంబం ధం లేని ప్రైవేటు వ్యక్తి బి.సూర్యనారాయణమూర్తి ఇదే సమావేశంలో ప్రసంగించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమావేశంలో హాజరైన సచివాలయ సిబ్బందిలో అధిక సంఖ్యలో మహిళలు ఉండడం, వారి కుటుంబాల గురించి బి.సూర్యనారాయణమూర్తి ప్రస్తావించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా జరుపుతున్న ప్రభుత్వ కార్యక్రమానికి, ప్రైవేట్ వ్యక్తి వచ్చి సమావేశంలో బి.సూర్య నారాయణమూర్తి చేసిన ప్రసంగంపై ఎండీవో రమణారెడ్డిని వివరణ కోరగా అతనితో ఉన్న పరిచయం కొద్ది పిలవడం జరిగిందని, ఇకముందు ఇలా జరగకుండా చూసుకుంటానని రమణారెడ్డి తెలిపారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలో డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలి



అనకాపల్లి : తెలుగుదేశం ప్రభుత్వంలో ఇళ్ల కోసం డీడీలు ప్రభుత్వానికి చెల్లించారో, వారందరికీ ఇళ్లను మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకే జోగినాయుడు, పలకా సత్యనారాయణ డిమాండ్ చేశారు. జీవిఎంసీ కార్యాలయంలో సోమవారం దర్నా నిర్వహించారు. అనంతరం జోనల్ కమిషనర్ శ్రీరామూర్తిని, టిపిఆర్ఓ రమేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. సత్యనారాయణ పురంలో ఇళ్ల కోసం డీడీ లు కట్టిన లబ్ధిదారులతో,పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్య నారాయణ పురం గ్రామంలో అప్పటి అధికారులు ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారులు పేస్ -1లోని 2520 ఇల్లు కు, సిరసపల్లిలో 466 ఇల్లు, కొప్పాక లో 600 ఇళ్లకు డీడీ చెల్లించగా, వారికి అప్పట్లోనే అధికారులు సమక్షంలో డ్రా తీసి, గ ృహ మంజూరు పత్రాలను ఇవ్వడం,కరెంట్ బిల్లును, ఇంటి పన్నును కూడా కట్టించుకున్నారని,అప్పట్లో సామూహిక గృహ ప్రవేశాలు కూడా చేసారని అన్నారు.కానీ ఇప్పటి ప్రభుత్వం మరలా వారిని దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో వారు ఆందోళన చెందు తున్నారని అన్నారు. వార్డు వాలంటీర్లు అవగాహన లోపంతో లబ్ధిదారులను ఆందోళనలకు గురిచేస్తున్నారని తెలిపారు.పేస్ -2లో డీడీ లు కట్టిన 1760 లబ్ధిదారులకు కూడా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. 90%పనులు పూర్తయిన, ఎప్పుడు ఇళ్లను ఇస్తారో అని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని,వారు అద్దెఇంట్లలో భాదాలుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ జీతంతో పనిచేస్తున్న వాలింటీర్లు కొన్ని ప్రాంతాలలో వైసీపీ కార్యకర్తలు లాగా వ్యవ హరిస్తున్నారాని, లబ్ధిదారుల ఎంపికలలో వివక్ష చూపుతున్నారని, అలాకాకుండా 100%అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను మాంజూరు చేయాలని కోరారు. తమ ప్రభుత్వంలో గాంధీ నగరంలో 2కోట్లతో కళ్యాణమండపాన్ని నిర్మించడం జరిగిందని, వంట షెడ్డును, మరుగుదొడ్లను, కాలువపై వంతెనను వెంటనే నిర్మించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాండ్రేగుల రాజు, బొడ్డేడ మురళి, బొడ్డేడ శ్రీను, ఆకుల నానాజి, కసిరెడ్డి సత్తిబాబు, కొణ తాల తులసి, సురె సతీష్, సూర్య ప్రభా,పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాపాహోమ్‌ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా



విశాఖపట్నం : సూర్యాబాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోంను నగర పోలీస్ కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా సందర్శించారు. నగర పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్ట మొదటిసారిగా పాపాహోమ్‌కు విచ్చేసి పాపాహోమ్‌ను సందర్శించి పాపా హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న బాలురను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమా లను అడిగి తెలుసుకున్నారు. పాపాహోమ్‌ను నిర్వహిస్తున్న తీరును పాపాహోమ్ అధ్య క్షులు పి.సత్యనారాయణ వివరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ పాపాహోమ్ చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా పాపాహోమ్ బాలురను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతిఒక్కరు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలన్నారు. గ్రూపు-1 సివిల్స్, బ్యాంకింగ్, పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్.ఐ.లు, మరియు ఆర్మీలో స్థిరపడాలన్నారు. నగరంలో పోలీస్ శాఖ తరుపున కొన్ని పాఠశాలలను దత్తత తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా పాపాహోమ్‌ను కూడా తీసుకుంటామని తెలిపారు. పాపాహోమ్‌కి అతి త్వరలో సంక్షేమ నిధిని (కార్పస్ ఫండ్) ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాపాహోమ్ కమిటి సభ్యులు పాపాహోమ్ ఉన్నతికి కృషి చేస్తున్నందుకు ప్రశంసించి బాలురందరిని ఆశీర్వాదించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి టి. హేమ చంద్రరావు, కోశాధికారి ఆర్.సి. జైన్, పాపాహోం ఉపాధ్యక్షులు డి.సూర్య ప్రకాశరావు, కార్యవర్గ సభ్యులు మట్టపల్లి విశ్వేశ్వరరావు, వి.రాజ్యలక్ష్మి మరియు వంకాయల సన్యాసిరాజు, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనకాపల్లి : మండలంలోని బి ఆర్ టి కాలనీ లో గత నెల 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ వారిచే కంటి పరీక్షలు నిర్వహించారు ఈ క్యాంపు ఎంపిక చేసిన వారికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయడం జరిగింది. స్వర్గీయ రత్నాల వైకుంఠ రావు మాస్టారు మరియు స్వర్గీయ డాక్టర్ వై రాజు జ్ఞాపకార్థం ఇక్కడ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఆర్గనైజర్ ఫార్మసిస్ట్ రత్నాల గిరిజ ప్రకాష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి శివాజీ పీలా సంతోష్, బుద్ధ నాగేశ్వరరావు, బుద్ధ సత్యనారాయణ, సతీష్, ఈశ్వరరావు మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా లలితా సహస్ర హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావంచా వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం లలితా సహస్ర హెూమం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హెూమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 11 గంటలకు పూర్ణహుతి నిర్వహించారు. వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, ఏసి రమేష్ బాబు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు చల్లపల్లి ప్రసాద్ శర్మ, కొంపెల్ల మూర్తి, కూచిభట్ల ప్రసాద్, ప్రయాగ రాంబాబు తదితరులు నిర్వహించారు.




ప్లాస్టిక్‌ను నిరోధించి, పర్యావరణాన్ని కాపాడాలనీ భీమిలి జోనల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు ఆదేశాల మేరకు శానిటరీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్వఛ్ఛ పర్యవేక్షణలో భాగంగా శానిటరీ సిబ్బంది జోనల్ కార్యాలయం నుంచి గంటస్థంబం మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొడి-తడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలని కోరారు. ప్లాస్టిక్ ని నిరోధించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## కాకినాడ జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి



కాకినాడ: స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులు, ఫిర్యాదులు, అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ స్పందన సమావేశపు హాలులో 754 మంది అర్జిదారులు, ఫిర్యాదుదారులు హాజరై కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టరు జి.లక్ష్మీ శ , జేసి-2 జి.రాజకమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల ిరిష్కారంలో జాప్యం లేకుండా సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాల నివేదికలను వారం వారం సమర్పించాలని,ిరిష్కారంలో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు. గృహాలు, ఇంటి స్థలాలు కావాలని, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని, గృహ సమస్యలు, కుటుంబ తగాదాలు పరిష్కరించాలని, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని, విభిన్న ప్రతిభావంతులు సదరమ్ సర్టిఫికేట్లు, ఉద్యోగాలు, పింఛన్ల మంజూరుకు అర్జీలు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. రెవెన్యూ శాఖకు 512, రూరల్ ఇళ్ల స్థలాలకు 115, విభిన్న ప్రతిభావంతులకు 20, మీసేవా సర్వీసులు 14, రేషన్ కార్డులకు 15, వైఎస్ఆర్ బీమా 10 , డిఆర్.డి.ఏ పింఛన్లు 12, హౌసింగ్ 3, అర్బన్ హౌసింగ్ 25, పింఛన్లుకు 28 అర్జీలు రాగా, వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన కర్రి వెంకట శ్రీనివాస్, తదితరులు గతంలో గేదెల రుణాల కొరకు పశుసంవర్ధక శాఖకు దరఖాస్తు చేయగా, వాటిని మంజూరు చేసి, బ్యాంకులకు పంపించారని, బ్యాంక్ లు గానీ, పశుసంవర్ధక శాఖ గానీ ఎటువంటి గేదెలను లబ్దిదారులకు అందజేయకుండా రుణాలు కట్టమని బ్యాంకులు ఒత్తిడి జేస్తున్నాయని, వారి ఖాతాల్లో జమ అయిన సొమ్మును బ్యాంకుల వారు రుణం జమ వేసుకుంటున్నారని, ఈ సంవత్సరం రుణాలకు దరఖాస్తు చేస్తే అర్హులు కారని ఎస్.సి. కార్పొరేషన్ వారు తెలిపారని, న్యాయం చేయాలని కలక్టరకు ఫిర్యాదు చేయగా, పశుసంవర్ధక శాఖ జేడిని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన యం.కె.రాజు గత 16 సంవత్సరాలుగా భారత ,సైనికునిగా పని చేస్తున్నానని, ప్రస్తుతం బంగ్లాదేశ్ బోర్డర్ లో పని చేస్తున్నానని, భారత ప్రభుత్వం సైనికులకు ప్రోత్సహకంగా క్రింద ఇచ్చే ప్రభుత్వ భూమిని మంజూరు చేయాల్సిందిగా కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా, ఉప్పలగుప్తం మండలం తహశిల్దార్ కు పరిశీలించి తగు చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మర్రి అప్పల రాజు భుత్వ చెరువు 6.19 సెంట్లు డా. రంగరాజు అనే అతను ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని, సదరు భూమిని పేద ప్రజలకు నివాస స్థలాలుగా అందజేయాలని కోరుతూ కలక్టరుకు అర్జీని సమర్పించగా, జగ్గంపేట తహశిల్దార్ ను విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి వెంకయ్య నాయుడు తనకు గల 2.83 సెంట్లు భూమిని తన అన్న పిల్లలు ఆక్రమించుకుని, తనను పోషించడం లేదని, న్యాయం చేయాలని కలక్టరుకు అర్జీని అందజేయగా, కోటనందురు తహశిల్దార్ కు విచారణ జరిపి సీనియర్ సిటిజన్ చట్టం క్రింద తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మందుబాబులుకు జైలుశిక్ష, జరిమానా

పరవాడ: పరవాడ మండలములో మద్యంసేవించి వాహనము నడుపుతూ పట్టుబడిన పదిమందిని కోర్టులోహజరుపరచగా వారివద్దనుండి 8500రూపాయాలు జరిమాన విదించింది. దీంట్లో మారేడిపూడి కోలనీకిచెందిన నాగార్జున సింగ్‌కి రెండురోజులు జైలుశిక్ష, 1000రూపాయాలు జరిమాన, మునగపాక గ్రామానికి చెందిన డి.జోగిఅప్పలనాయుడుకి 1000 రూపాయాలుజరిమాన మరియు రెండురోజులు జైలుశిక్షవిదించిందనీ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ బంగారుపాప,పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

# ప్రజా సమస్యలపై సత్వరం న్యాయం చేయండి

## ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ


కాకినాడ : ప్రజా సమస్యపై సత్వరం స్పందించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ ఎస్వి.శ్రీధర్‌రావు,ఓఎస్‌డి ఆరిఫ్ హఫీజ్‌లు స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్జీదారులను నుంది అర్జీలు స్వీకరించారు.సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిర్యాదుదారుల సమక్షంలో మాట్లాడి సమస్యలను తెలియజేసారు.స్పందన పిర్యాదులపై తీసుకున్నా చర్యలుపై తనకు ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.మొత్తం 76 పిర్యాదులు స్వీకరించారు. వచ్చే వారంయధావిధిగా స్పందన కార్యక్రమం కొనసాగుతుందని నిర్భయంగా వచ్చితమ సమస్యలు తెలుపాలని నయీమ్ ఎస్పీ అస్మీ తెలిపారు.

# వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ ర్యాలీ




కాకినాడ: ఎస్సీ వర్గీకరణ కోరుతూ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు సోమవారం కాకినాడలో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ స్ధానిక బాలాజీ చెర్వు సెంటర్లో ప్రారంభమై జిల్లా పరిషత్ మీదుగా కలెక్టరేట్ వద్ద భారీ ప్రదర్శన జరిగింది.ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ,జిల్లా అధ్యక్షులు కొండేపూడి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ రాబోయే కేబినెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వంచర్యలు తీసుకొని పార్లమెంటులో చట్టం చేయాలని తద్వారా వర్గీకరణ బిల్లు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.వర్గీకరణకు సహకరిస్తామని గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోచ్చిన మామీ అమలు చెయ్యాలన్నారు.

నవంబర్10 నుండి రాష్ట్రంలోని అన్నిగ్రామ సచివాలయాల వద్ద వర్గీకరణ కొరకు ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,సానుభూతి పరులు వినతులు అందిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడత విజయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పలివెల రవి, అనంత కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు మందపల్లి సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# అదుపుతప్పి కాలువలోకి దూసుకువెళ్లిన బస్సు

## ప్రయాణికులకు స్వల్పగాయాలు ...తప్పిన పెను ప్రమాదం



కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట మండలం కె.పెదపూడి వద్ద హైదరాబాద్ నుండి అమలాపురం వస్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి కాలువలోకి దూసుకువెళ్లింది.దీంతో ప్రయాణికులు స్వల్పగాయాపాలయ్యారు. అమలాపురం దగ్గరలోకి బస్సు చేరుకోవడం తో బస్సులో ప్రయాణికులు తక్కువ సంఖ్యలో వున్నారు.బస్సు డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. తెల్లవారుజామున ఈ సంఘటన జరగడంతో స్థానికులు హుటాహుటిన బస్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులను బయటకు తీసి కాపాడారు.ఎవ్వరికీ ఏమి జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ట్రావెల్స్ సిబ్బంది మాత్రం నెంబర్ ప్లేట్ కనపడకుండా మూసేసి నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పించుకునే ధోరణిలో వ్యవహరించారు.ముక్కామల నుండి అంబాజీపేట వరకు ప్రమాదకరమైన మలుపులు ఉండటంతో ఇక్కడ పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ఆర్ అండ్ బి అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది.ఇకనైనా ప్రమాదాల ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సతీష్‌కు అంతిమ వీడ్కోలు

### చదువుకోసం దూరమవుతున్నావను కున్నాం......ఇలా శాశ్వతంగా దూరమవుతావనుకోలేదు....

## గుండెలు పగిలేలా......తల్లిదండ్రుల రోదన....



గాజువాక: ఈ నెల 26వ తేదీన పంజాబ్ వద్ద రోడ్డు ప్రమాదంలో యారాడ ప్రాంతానికి చెందిన నాగోతి సతీష్ (19) దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే మృతదేహాన్ని సోమవారం యారాడ గ్రామాన్ని తీసుకురావడంతో కొడుకు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రుల గుండెలు పగిలేలా కన్నీరపర్వంతమైయ్యారు. వారిని ఆపడం ఎవరితరం కాలేదు. యారాడ గ్రామానికి చెందిన నాగోతి సతీష్ (19) పంజాబ్ వద్ద గల లౌలీ ప్రొఫిసినల్ యూనివర్శిటీలో బి.టెక్(మెకానికల్) రెండో సం. చదువుతున్నాడు. ప్రమాదం జరిగిన రోజు గత శనివారం యూనివర్శిటీ సెలవు కావడంతో అద్దెకు బైక్‌ను తీసుకొని విహారానికి వెళుతుండగా వాహనం అదుపు తప్పి సతీష్ తన స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో సతీష్ అక్కడక్కడే దుర్మరణం చెందగా, మరో యువకుడు పంజాబ్ వద్ద ఆసుపత్రిలో చికిత్స పొందుతన్నాడు. అక్కడ మృతి చెందిన సతీష్ మృతదేహాన్ని సోమవారం విమానంలో నగరానికి తీసుకురాగా, అక్కడనుంచి అంబులెన్స్ ద్వారా యారడ స్వగృహానికి తీసుకొచ్చారు. ప్రమాంలో మృతి చెందిన తన కుమాడ్ని చూసిన తల్లి సరోజిని, తండ్రి రామారావులు కన్నీరు మున్నీరైయ్యారు. ఉన్నత చదువుకు తమనుంచి దూరం అవుతున్నావు అనుకున్నాముగాని ఇలా శాస్వతంగా దూరం అవుతావని అనుకోలేదని గుండెలు పగిలేలా రోదించారు. విషయం తెలుసుకన్న గాజువాక తహశీల్దార్ చిన్నికృష్ణ, వైకాపా యువజన విభాగ ప్రతినిధి తిప్పల దేవన్‌రెడ్డి, నాగోతి మధు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం హర్షణీయం

## రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు



కాకినాడ: ప్రభుత్వ కార్యాలయాల్లో పరిపాలన వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం హర్షణీయమని, ఈ విషయంలో ఉపరవాణా కమీషనర్ సిహెచ్ ప్రతాప్ కృషి అభినంద నీయమని ఎం.రాజుబాబు అన్నారు. కాకినాడలోని ఉపరవాణా కార్యాలయం లో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు ఆధ్వర్యంలో జోనల్ కార్యవర్గ సభ్యులు డిటిసి ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజుబాబు మాట్లాడుతూ తూర్పు,పశ్చిమ, కృష్ణా జిల్లాల పరిధిలోని రవాణా శాఖలో పనిచేస్తున్న 8 మంది ఉద్యోగులకు ఇటీవల జూనియర్ అసిస్టెంట్లకు నుండి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడం పట్ల అన్నివర్గాల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని,అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగుల్లో ఆనందంతో పాటు ధైర్యాన్ని నింపిందన్నారు.ఈ క్రమంలో శాఖాపరంగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామని ఉద్యోగుల తరుపున రాజుబాబు హామీ ఇచ్చారు. డిటిసి ప్రతాప్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం ఉద్యోగుల పదోన్నతుల విషయంలో తక్షణం చొరవచూపాలనే దిశ నిర్దేశం చేసారని, పదోన్నతి పొందేందుకు ఉద్యోగి అర్హత కలగి ఉంటే, పదోన్నతి కల్పించడం తమ బాధ్యతని అందులో భాగంగానే జోన్ 2 పరిధిలోని మూడు జిల్లాల్లోని ఖాళీగా ఉన్న పోస్టుల్లో అర్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించామని తెలిపారు.ఏ స్థాయిలో పోస్టులు ఖాళీలు ఉన్నా త్వరితగతిన భర్తీ చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో జిల్లాలోని అధికారులు ఉద్యోగులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. శాఖలోని నూతన విధానాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఉండాలన్నారు. డిటిసిని కలిసిన వారిలో జోనల్ ఉపాధ్యక్షురాలు జి.ఉషా సుందరి, సంయుక్త కార్యదర్శి కె.వి.వి.నాగమురళి,ఈసి మెంబెర్ షేక్ అబ్దుల్ లాతిబ్, జిల్లా ఉద్యోగ సంఘ నాయకులు పెన్సిన్‌బాబు, ప్రసాద్, జగన్నాదరాజు పలువురు ఉద్యోగులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విధ్యార్ధులకు అంతర్జాతీయ అవార్డులు

## అభినందించిన జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం:- పాలకొండ మండలం తంపటాపల్లి ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3 అంతర్జాతీయ, 5 జాతీయ అవార్డులు వచ్చాయని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సి.హెచ్. లీలావతి తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో 129 దేశాలకు జపాన్ దేశ స్వచ్ఛంద సంస్థ ఆన్ లైన్లో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో ఎస్.చాందిని, ఎస్.శ్రీవల్లి, బి.విజయవర్ధన్ విద్యార్ధులకు అంతర్జాతీయ పికాసో అవార్డులను గెలుచుకున్నారని, 150వ గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 2న జాతీయ స్థాయిలో హైదరబాదులో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో ఎస్.హసినీ, ఎస్.హరిత, బి.అనుషా, టి.భూపతినాయుడు, వి.తేజశ్విని లకు ఈ అవార్డులు వచ్చాయని తెలిపారు. మన దేశానికి, మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. సోమవారం అవార్డు పొందిన విజేతలతో పాఠశాల డ్రాయింగ్ టీచర్ జి.మురళీకృష్ణ, జిల్లాకలెక్టరు జె.నివాస్ మరియు జాయింట్ కలెక్టరు -2 రెడ్డి గున్నయ్యను మర్యాదపూర్వకంగా కలిసారు.

# యు.పి.ఎస్.సికి ఆదిత్య విద్యార్ధి కమల్ కుమార్



గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల ఆదిత్యకాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన సివిల్ ఇంజనీరింగి పార్టెమెంట్‌కు చెందిన కమల్ కుమార్ అనే విద్యార్ధి యూని యన్ పబ్లిక్ సర్వీస్కమీషన్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎక్జామి నేషన్-2019 నందు ఉత్తీర్ణుడై ఉద్యోగ అర్హత సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.కె.రామకృష్ణారావు తెలిపారు.పబ్లిక్ సర్వీస్ కమీషన్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో విశేషప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన కమల్ కుమార్‌ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్డా.ఎన్. శేషారెడ్డి,వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలప్రిన్సిపాల్ డా.ఆదిరెడ్డి రమేష్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రామకృష్ణ విభాగాధిపతి నాగసాయి అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్
# తిరుపతిలో దసరా, దీపావళి ఉత్సవాలు

## బంపర్ డ్రా.. ఈ ఉత్సవాల్లో గంటగంటకూ బహుమతులు

## మొత్తం రూ. 50 లక్షల విలువైన బహుమతులు

తిరుపతి: సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ తిరుపతిలో దసరా. దీపావళి ఉత్సవాలు (సెప్టెంబర్-25 నుండి అక్టోబర్-28) వరకు నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు సి.ఎం.ఆర్. యాజమాన్యం 50 లక్షల రూపాయల విలువైన బహుమతులను ప్రకటటించారు. ఈ ఉత్సవాల్లో గంట గంటకూ బహుమతులు ప్రకటించటం జరిగింది.

ఇందులో భాగంగా టెలివిజన్లు, రైస్ కుక్కర్లు, ఫ్రిడ్జులు, వాషింగ్ మెషిన్లు, గ్రైండర్లు, ప్యూర్ ఇట్లు, మైక్రోవోవెన్లు, మెగా డ్రాలో భాగంగా - స్కూటీలు, రాయల్ ఇన్‌ఫీల్డ్ బుల్లెట్లు ప్రకటించటం జరిగింది. అదే విధంగా బంపర్ డ్రా కు మారుతీ ఆల్టో కార్లు ప్రకటించారు.

మెగా బంపర్ డ్రాను 28-10-2019న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.భాను ప్రకాష్ రెడ్డి, బిజెపీ స్టేట్ సెక్రటరీ, మాజీ టిటిడి బోర్డ్ మెంబరు నాగోతు హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్, ఎ.బి.వి.పి. స్టేట్ సెక్రటరీ, రామ్ కిషోర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, టి.టి.డి. సి.ఐ. లు ముఖ్య అతిథులుగా హాజరయి విజేతలను ప్రకటించటం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సి.ఎం.ఆర్. యాజమాన్యం తిరుపతిలో ఇలాంటి కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందంగా ఉందన్నారు.




*బంపర్ డ్రాలో:*

*1) మారుతి ఆల్టో విజేత జి.అంకమ్మ - శ్రీకాళహస్తి, 2) రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ విజేత - జి.సురేందర్ బాబు - తిరుపతి, 3) యమహా ఫ్యాషినో స్కూటీ విజేత - ఎ.పద్మ, 4) ఫ్రిడ్జ్ విజేత - పి.హేమ, తిరుపతి, 5) ఎల్.ఇ.డి. టి.వి. విజేత - కె. మునయ్య,, 6) వాషింగ్ మెషిన్ విజేత - హిమబాబు, 7) మైక్రోవోవెన్ విజేత - పి.రఘులు బహుమతులు గెలుచుకున్నారు.*




# ధ్యాన స్థలంగా తొట్లకొండ అభివృద్ధి

## స్థూపం వెంటనే పునర్నిర్మిస్తాం

## పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఎం. శ్రీనివాసరావు



విశాఖపట్నం : కొండలో తొట్ల కొండలో ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న బౌద్ధ స్థూపాన్ని వెంటనే పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని పర్యాటక సాంస్కృతిక క్రీడల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఆయన తొట్లకొండ ను సందర్శించారు. దెబ్బతిన్న స్థూపాన్ని, ఆ ప్రాంతం ప్రస్తుతం ఉన్న పరిస్థితిని పరిశీలించారు. వెంటనే హైదరాబాదులోని సాంస్కృతిక శాఖ, పురావస్తు శాఖఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్థూపం పునర్నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రపంచానికి అహింసను ధ్యానాన్ని బోధించిన బుద్ధుడు జన్మించిన పవిత్ర భారతదేశం మనది అని, బౌద్ధం యొక్క జ్ఞాపకాలను పవిత్రంగా భద్ర పరుచుకోవాలి అన్నారు.

బౌద్ధులు నడయాడిన ప్రదేశాలున్న నియోజకవర్గం కి శాసనసభ్యులు గా ఉండడం, పురావస్తు, సాంస్కృతిక శాఖకు మంత్రిగా ఉండడం తన అదృష్టంగా మంత్రి పేర్కొన్నారు. తొట్లకొండను అభివృద్ధి చేసి ధ్యానం చేసుకునే స్థలంగా రూపొందిస్తామని చెప్పారు.

# ఉక్కులో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం




గాజువాక: ప్రజా జీవితంలో సమగ్రత, సంభావ్యతను ప్రోత్సహించడానికి ఉక్కు ఉద్యోగులలో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆర్ఐఎన్ఎల్ 2019 (అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2వరకు) విజిలెన్స్ అవగాహన వారోత్సవాన్ని సోమవారం ప్రారంభించింది. ఈ సంధర్భంగా పరిపాలనా భవనంలో ఉద్యోగులందరితో సమగ్రత ప్రతిజ్ఞతను ఉక్కు డైరెక్టర్ ఎ.కె. సక్సేనా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు సి.యం.డి పి.కె.రథ్ మాట్లాడుతూ సమగ్రత-జీవిత మార్గం అనే అంశాన్ని ఈ ఏడాది ఇతివృత్తంగా ఎంచుకుందని, సమగ్రతను ప్రధాన విలువగా ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. పరిసరప్రాంతలోని పౌరులను సున్నితంగా తీర్చిదిద్దడానికి అక్టోబర్ 29వ తేదీన గొర్లివానిపాలెం గ్రామంలో అవగాహన కోసం గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతరం మధ్య సమగ్రతను పెంపొందించడానికి ప్లాంట్ పరిసరాల్లోని పాఠశాలలు, కళాశాలలో వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 30న మూడు భాషలలో వకృత్వపోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలిపొందిన వారికి నవబర్ 2వ తేదీన కార్యక్రమంలో వారికి బహుమతి, సత్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు ప్రతినిధులు పి.జె.విజయకర్, కె.సి.దాస్, వివివేణుగోపాల్‌రావు, కె.కె.ఘోస్, వివిధ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు, హెచ్‌ఓడిలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూకు ప్రతిష్టాత్మకమైన ఐసిఐ అవార్డు

- అత్యుత్తమ నిర్మాణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ ఎంపిక
- అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఆంధ్ర విశ్వ కళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ విజయవాడ శాఖ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా బీచ్‌రోడ్డులో నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌కు అత్యుత్తమ నిర్మాణంగా గుర్తిస్తూ అవార్డును అందజేసింది. వర్సిటీకి ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల వీసీ హర్షం ప్రకటించారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో శంకర రావును అభినందించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అవార్డు లభించడం ఆనందాన్నిచ్చిందన్నారు. సువిశాలంగా, సుందరంగా, అధునాత నిర్మాణశైలితో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం జరిగిందన్నారు. దీనిని నిర్మించాలనే ఆలోచన, నిర్మాణం ప్రారంభంలో డిజైన్‌లు ఎంపిక ప్రక్రియలో తాను భాగం అయ్యానని గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో ఈ నిర్మాణం మరిన్ని అవార్డులను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ విధానం, శైలి విభాగంలో ఈ అవార్డును ఏయూ కన్వెన్షన్ సెంటర్ సాధించిందని ఇంజనీర్ ఆర్.శంకర రావు తెలిపారు.ఇటీవల విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఏయూ ఇంజనీర్ ఆర్.శంకర రావు అవార్డును స్వీకరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతపై ఆందోళన వద్దు

- వరదలు తగ్గాక లక్షల టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుంది
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు ధ్వజం



అమరావతి: ఇసుక కష్టాలు త్వరలోనే తొలగిపోతాయని.. ఇసుక కొరతపై ప్రజలు, భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చెందవద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు చెప్పారు. ఇసుక అంశంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నదులు, వాగుల్లో భారీగా వరద ప్రవహిస్తుండడంతో ఇసుక తవ్వడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి భవన నిర్మాణ కార్మికులతో ఉద్యమం చేయించాలని ఆలోచించడం సరికాదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఇసుక తోడేయడంతో గ్రీన్ ట్రిబ్యునల్ రూ.100 కోట్ల జరిమానా విధించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యావరణ చట్టాలను అనుసరించి ఇసుక విధానం రూపొందిస్తున్నారని చెప్పారు. నదులు, వాగుల్లో వరదలు తగ్గాక లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉంటుందని తెలిపారు. బ్రహ్మాజీ అనే భనవ నిర్మాణ కార్మికుడు కుటుంబ కారణాల వల్ల చనిపోతే ఇసుక కొరత వల్లే మరణించాడని చంద్రబాబు ట్వీట్ల మీద ట్వీట్లు చేస్తున్నారని మండిపడ్డారు.

***రాజకీయ విమర్శలు చేస్తే తిప్పికొడతాం***

చంద్రబాబు తానా అంటే పవన్ కల్యాణ్ తందానా అంటున్నారని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. 128 నెంబరు జీవో జారీపై కొన్ని పత్రికలు రాద్ధాంతం చేయడం సరికాదని, అది కేవలం పాలనా సంస్కరణల్లో భాగంగా చేసిందే తప్ప ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారాలకు కోత విధించినట్లు కాదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంచి సంబంధాలున్నాయన్నారు. చంద్రబాబుపై, పవన్ కల్యాణ్‌పై తమకు గౌరవం ఉందని, అయితే వారు రాజకీయ విమర్శలు చేస్తే మాత్రం ధైర్యంగా తిప్పి కొడతామని, ప్రతి విమర్శలు కూడా చేస్తామని అంబటి రాంబాబు తేల్చిచెప్పారు. చంద్రబాబును పవన్ కల్యాణ్ ఏనాడూ విమర్శించలేదన్నారు.

## ఎయిమ్స్ చిదంబరం తరలింపు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను ఎయిమ్స్‌కు తరలించారు. కడుపులో నొప్పిగా ఉందని ఆయన చెప్పడంతో వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చిదంబరం ఆరోగ్య పరిస్థితికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# భీమిలి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ వి.వినయ్ చంద్




విశాఖపట్నం: నవంబర్ నెల 9, 10వ తేదీలలో భీమిలి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతోందని, అధికారులు అందరూ వారి శాఖలకు సంబంధించిన కార్యక్రమాలను ఖరారు చేసి అవసరమైన ఏర్పాట్లు గావించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ తెలిపారు. సోమవారం ఈ విషయమై ఆయన జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా హార్టికల్చర్, సెరికల్చర్, హాండ్ లూమ్స్ మరియు టెక్స్ టైల్స్, పర్యాటక శాఖ, మత్స్యశాఖ, మెప్మా, డి ఆర్ డి ఎ తదితర శాఖలు స్టాల్స్, ఎగ్జిబిషన్స్ ఏర్పాటు గావించాలన్నారు. భీమిలి ఉత్సవ ప్రాంగణ మంతటా పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. స్టాల్స్ ఆకర్షణీయంగాను, వినూత్నంగాను ఉండేలా ప్రణాళిక చేయాలన్నారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల వివరాలు, హోటళ్ల వివరాలు మొదలైన వివరాలతో సవివరణమైన సమాచారాన్ని అందించాలన్నారు. ఫుడ్ కోర్టులలో విభిన్న రుచులతో, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు పలు కాంపిటేషన్లు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఆక్వా స్పోర్ట్స్ , వాటర్ స్కూటర్స్ మొదలగు ఎంటర్ టైన్ మెంట్లను ఏర్పాటు గావించాలన్నారు. ఉత్సవాలు రెండు రోజులు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. ఉత్తమ ప్రొపెషనల్స్ తో కల్చరల్ ఈవెంట్స్ ప్లాన్ చేయాలన్నారు. మెప్మాబజార్ ఏర్పాటు గావించాలన్నారు . ఈ రెండు రోజుల భీమిలి ఉత్సవ్ కు జె.రాధాకృష్ణమూర్తి, రీజనల్ డైరక్టర్, పర్యాటక శాఖ , వి.విశ్వేశ్వరరావు, ప్రాజెక్టుడైరక్టరు, డి ఆర్ డి ఎ మరియు బి.శ్రీనివాస్, సెట్విస్ సి ఇ ఓ లు పర్యవేక్షణ అధికారులు గా నియమించడం జరిగిందన్నారు. ఈ రెండు రోజుల ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులతో పలు కమిటీలను ఏర్పాటు గావించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్, పర్యాటక శాఖ రీజనల్ డైరక్టరు రాధాకృష్ణమూర్తి పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్నీ చెప్పుకున్నారు కానీ.. నిర్ణయం వంశీదే: సుజనా



నెల్లూరు: సామర్థ్యం, సమర్థత ఉన్న నేతలను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామని బీజేపీ నేత సుజనా చౌదరి తెలిపారు. బీజేపీని వల్లభనేని వంశీ సంప్రదించారు..ఇబ్బందులు చెప్పుకున్నారు. నిర్ణయం తీసుకోవాల్సింది వంశీనే అని ఏబీఎన్‌తో సుజనా వ్యాఖ్యానించారు. ఏపీకి కేంద్ర సాయంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఏపీ ప్రభుత్వ అవగాహన రాహిత్యం.. తప్పిదాల వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com